

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

గురువారం 25-12-2025 పేజీలు : 19




2వ పేజీలో

# తీరంలో మృత్యుఘోష



- తీరానికి కొట్టుకొస్తున్న తాబేళ్ల మృత్యు కళేబరాలు
- వాటిని పీక్కు తింటున్న కాకులు,ముగజీవులు? ఆందోళన చెందుతున్న జంతు ప్రేమికులు
- సముద్రంలో కాలుష్య కారణంగా చనిపోతున్న తాబేళ్ళు
- అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని పలువురి విజ్ఞప్తి

# నేడు క్రిస్మస్ పర్వదినం..!

- చర్చిలను విద్యుద్దీపాలతో సుందరంగా ముస్తాబు
- నక్షత్రాలతో క్రిస్మస్ ట్రీలను అందంగా అలంకరణ
- భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు




3వ పేజీలో

## పార్కింగ్ జాడలేదు గాని..

- సరైన పార్కింగ్ స్థలాలు లేక వాహనదారులు అగచాట్లు
- జీవీఎంసీ మాస్టర్ ప్లాన్ అట్టర్ ఫ్లాప్
- పేరుకే స్మార్ట్ సిటీ పార్కింగ్ సమస్య పెద్ద గుదిబండ

2 లో

# ట్రాఫిక్ జరిమానాలు జాస్తి..!




- లక్షల్లో పెరిగిన వాహనాలు
- డైమండ్ పార్క్, జగదాంబ పార్కింగ్ స్థలాలు మాత్రమే..
- ఫుట్ పాత్లు,పార్కింగ్ స్థలాలు కబ్జాలు
- భవనాల పార్కింగ్ సెల్లర్లలో వ్యాపారాలే
- సెల్లర్ల అక్రమాల తొలగించని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ శాఖ
- జీవీఎంసీ కమిషనర్,పోలీస్ కమిషనర్ పార్కింగ్ల పై దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి


## రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ ప్రక్రియలో భవిష్యత్తు కు పెద్దపీట

(వార్త 6వ పేజీలో) ● ఎంపీ శ్రీ భరత్



## దారపాలెం దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు..

3వ పేజీలో



- వృద్ధురాలిని భయపెట్టి బంగారు నగలు దోచుకున్న దొంగలు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

# తీరంలో మృత్యు ఘోష..!

**(విశాఖపట్నం : మేజర్ న్యూస్)**

సముద్రంలో కాలుష్యాన్ని నియంత్రిస్తూ జీవజాలం మనుగడకు దోహదపడుతున్న సముద్రపు తాబేళ్లు మృత్యువాత పడుతున్నాయి. సముద్రతీరంలో తాబేళ్ల మరణాల గణాంకాలు చూస్తే ఈ విషయం తేటతెల్లమవుతుంది. ఇదే కొనసాగితే తాబేళ్ల జాతి క్రమేపీ అంతరించి పోయే ప్రమాదం ఉందని జంతు ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం శ్రద్ధపెట్టి తాబేలు జాతి సంరక్షణకు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.బాపట్ల, విజయనగరం, ప్రకాశం, శ్రీకాకుళం, కృష్ణా, కాకినాడ, అనకాపల్లి, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, విశాఖపట్టణం తదితర జిల్లాల పరిధిలోని తీర ప్రాంతంలో ఒక్క జనవరి నెలలోనే 3,085 తాబేళ్లు మరణించినట్టు వాటి సంరక్షణ కోసం పనిచేస్తున్న ట్రీ ఫౌండేషన్ సంస్థ వెల్లడించింది. వాస్తవానికి ఇవన్నీ తీరానికి కొట్టుకొచ్చినవే. మృతి చెంది సముద్రంలో కలిసి పోయిన తాబేళ్ల సంఖ్య ఇంతకు ఎన్నో రెట్లు అధికంగా ఉంటుందని అంచనా..

**సముద్ర జీవుల్ని రక్షిస్తూ..** సముద్రంలో విపరీతంగా ఉత్పత్తి అయ్యే నాచు, సూర్యకిరణాలను సముద్రపు లోతుల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటుంది.

దీనివల్ల సముద్రంలో పెరిగే జంతు జాలానికి ఆక్సిజన్ సక్రమంగా అందే అవకాశముండదు. అదే జరిగితే జంతుజాలం చాలా వరకు చనిపోవడంతో పాటు మిగిలిన జంతు జాలానికి ఎదుగుదల ఉండదు. తాబేళు ఈ నాచును ఆహారంగా తీసుకుని దాని ఉత్పత్తిని నియంత్రిస్తున్నాయి.సముద్రంలో కాలుష్యాన్ని ఉత్పత్తి చేసే జల్లి ఫిష్లను సైతం తాబేళ్లు ఆహారంగా తీసుకుంటాయి. సముద్ర గర్భంలో ఉన్న కొండలు, గుట్టల్లో చేపలు గుడ్లుపెట్టే కేంద్రాలను తాబేళ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుంటాయి. దీనివల్ల మత్స్య సంపద వృద్ధి చెంది మత్స్యకారులకు మేలు జరుగుతుంది.

**ఆ విధంగా అంతరిస్తున్నాయ్..** సముద్ర తాబేళ్లు జలాల అడుగున ఉంటున్నప్పటికి ప్రతి 40 నిమిషాలకోసారి శ్వాస తీసుకునేందుకు ఉపరితలానికి రావాల్సిందే. ఇలావచ్చి తిరిగి వెళ్లే క్రమంలో మోటారు బోట్లు, మత్స్యకారుల టేకు, నానాజాతి వలల వల్ల కొన్ని, కాలుష్యానికి గురై మరికొన్ని మృత్యువాత పడుతున్నాయి. ఏపీలోని మచిలీపట్నం, కాకినాడ, విశాఖపట్నం, విజయ-నగరం తదితర ప్రాంతాల్లో ఈ తరహా వలలు అధికంగా వా-డుతుండడంతో తాబేళ్ల మరణాలు అధికంగా ఉన్నాయని టీ ఫౌండేషన్ వెల్లడించింది.ఏటా జనవరి నుంచి మే వరకు గుడ్లు పెట్టేందుకు తాబళ్లు తీరప్రాంతానికి వచ్చి ఇసుకలో గుంతలు తీసి గుడ్లు పెట్టి వెళతాయి. 48 నుంచి 50 రోజుల మధ్యకాలంలో ఆ గుడ్లుగా మారతాయి. ఈ క్రమంలోనే తాబేలు జాతి అధికంగా అంతరిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. తాబేలు గుడ్లు, పిల్లల సమయంలో నక్కలు, కుక్కలు, ఇతర జంతువులు కొన్ని గుడ్లు, పిల్లల్ని తినేస్తున్నాయి.పిల్లలుగా మారిన తాబేళ్లు 3 గంటల్లోపు నీటిలోకి చేరకుంటే చనిపోతాయి. కొన్ని నీటిలోకి చేరినా శ్వాస కోసం నీటిపైన తేలియాడేటప్పుడు పెద్ద పెద్ద పక్షులు వాటిని పొడిచి చంపుతున్నాయి. ఉత్పత్తి అవుతున్న తాబేలు పిల్లల్లో 10 శాతం కూడా బతకడం లేదని అంచనా. భారత వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972 ప్రకారం తాబేళ్లను చంపడం, వాటి గుడ్లను తినడం నేరం. ఈ నేరానికి పాల్పడితే ఏడేళ్లు జైలు శిక్షతో పాటు రూ. 25 వేల జరిమానా విధిస్తారు.

**ప్రభుత్వ చర్యలు శూన్యం..** తాబేళ్ల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. తాబేళ్లు గుడ్లు పెట్టే జనవరి నుంచి మే నెలల్లో తీరంలో సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఆ ఐదు నెలల పాటు ప్రత్యేకంగా అవగాహన కలిగిన సిబ్బందిని నియమించి తాబేళ్ల గుడ్లను సేకరించి సంరక్షణ కేంద్రాల్లో పొదిగించాలి. పిల్లలు ఉత్పత్తి అయ్యాక వాటిని సురక్షితంగా నీటిలో వదలాలి.ఇందుకోసం తగినన్ని నిధులు కేటాయించి సంరక్షణ కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూడాలి. మరోవైపు సముద్రంలో తాబేళ్లు చిక్కుకోని వలలనే వాడేలా మత్స్యకారులకు ఆదేశాలివ్వాలి. తాబేళ్ల ప్రాధాన్యంపై ఎప్పటికప్పుడు మత్స్యకారులకు అవగాహన కల్పించాలి. ఇందుకు ప్రభుత్వం అటవీ, పర్యావరణ శాఖలు సమన్వయం చేసుకోవాలి. కానీ కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు.

### విశాఖ తీరంలో ఎక్కువగా చనిపోతున్న తాబేళ్ళు ..!

విశాఖ తీరంలో తాబేళ్లు చనిపోవడానికి ప్రధాన కారణాలు మెకనైజ్డ్ ఫిషింగ్ వలలు, కాలుష్యం, అక్రమ చేపల వేట, ట్రావలింగ్ బోట్లు. ముఖ్యంగా ఆలివ్ రిడ్లీ తాబేళ్లు అధికంగా మరణిస్తున్నాయి, వాటిని రక్షించడానికి ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకుంటున్నా సమస్య కొనసాగుతోంది. భారీ చేపల వలలు, సముద్రం అడుగున ఉండే వలలు తాబేళ్లను చుట్టుముట్టి, అవి గాలి పీల్చుకోలేక ఊపిరాడక చనిపోతున్నాయి. ట్లోతైన సముద్రంలో వెళ్లే ట్రావలింగ్ బోట్లు తాబేళ్లను ఢీకొట్టి గాయపరచడం, చంపడం జరుగుతోంది. సముద్ర కాలుష్యం కూడా తాబేళ్ల మరణాలకు ఒక కారణం. నిబంధనలను ఉల్లంఘించి





తీరానికి దగ్గరగా చేపలు పట్టడం వల్ల సమస్య పెరుగుతోంది. మరోవైపు అధికారులు మత్స్యకారులకు తాబేళ్లను రక్షించడంపై అవగాహన కల్పిస్తున్నారు. తీరానికి 5 నాటికల్ మైళ్ళ దూరం లోపల భారీ వలలు వేయడాన్ని నిషేధించారు, కానీ అమలు సరిగా లేదు. తాబేళ్ల గుడ్లు పెంచడానికి ప్రత్యేక హెచ్చరిక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.జనవరి 2025 లో ఆంధ్రప్రదేశ్ తీరంలో 3,000 పైగా తాబేళ్లు చనిపోయాయని ఒక సర్వేలో తేలింది, ఇది ఆందోళన కలిగించే విషయం.మరణించిన తాబేళ్ల కళేబరాలు తీరానికి కొట్టుకొస్తున్నాయి, వాటిని సరిగా ఖననం చేయకపోవడం వల్ల కుక్కలు, కాకులు పీక్కు తింటున్నాయి.

# పార్కింగ్ జాడే లేదు గాని..ట్రాఫిక్ జరిమానాలు జాస్తి..!!

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

స్మార్ట్ నగరం గా ఎదుగుతున్న విశాఖలో పార్కింగ్ స్థలాలు కోసం వాహనదారులు నానా అగచాట్లు పడుతున్నారు.పార్కింగ్ స్థలాలు వెతుకోవడంలో వాహనాలు ఉన్న నగర ప్రజల పాట్లు అంతా ఇంతా కావు.జీవీఎంసీ ఏర్పడి దశబ్ధాలు గడుస్తున్న సరైన ప్లానింగ్ అమలు చేయకపోవడం తో ప్రజలకు పార్కింగ్ అవసరాల పాట్లు తప్పడం లేదు.దీని అంతటికీ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు,వుడా,

జీవీఎంసీ,నగర పోలీసు శాఖ సమన్వయం గా పనిచేయకపోవడం మూలంగా రోజురోజుకు పార్కింగ్ సమస్య పెద్ద గుదిబండగా మారింది.నగరంలో వాహనాల సంఖ్య సుమారు 6 లక్షల వరకు పెరిగిపోవడం తో ఈ పార్కింగ్ సమస్య కొండలాగా మారింది.ద్విచక్ర వాహనాలు,ఆటోలు,కార్లు రహణ వాహనాలు ఇబ్బడిముబ్బడిగా నగర రోడ్ల పై ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరం ప్రయాణిచడం తో అవి ఆగే చోట్ల పార్కింగ్ స్థలాలు కరువు అవ్వడం తో నగరంలో ట్రాఫిక్ సమస్యలు మరింత ఎక్కువ అయ్యాయి.

### పార్కింగ్ స్థలాలు నిల్..
### పోలీస్ జరిమానాలు ఫుల్...

నగరంలో విశాలమైన రోడ్లు నిర్మిస్తున్న జీవీఎంసీ ముఖ్యమైన పార్కింగ్ స్థలాలు పై అసలు దృష్టి పెట్టడం లేదు.వుడా ఇచ్చిన మాస్టర్ ప్లాన్స్ ను సక్రమంగా అమలు చేయడంలేదు. దీనికి తోడు పార్కింగ్ స్థలాలు లేక వాహనదారులు కాసేపు రోడ్డు సైడ్ ఎక్కడైనా వాహనాలను పార్కింగ్ చేస్తే ట్రాఫిక్ పోలీసులు ప్రత్యక్షమై వందలు,వేలు జరిమానాలు అడ్డంగా విధించి వాహనదారుల సొమ్మును భారీగా దోపిడీ చేస్తున్నారు.వాహనదారుల మాటను అసలు పట్టించుకోకుండా ఆయా స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ జరిమానాల టార్గెట్ పూర్తి చేసుకోవడానికి తప్పించి పార్కింగ్ స్థలాల ఏర్పాటు పై దృష్టి సారించడం లేదు.నగర రోడ్ల వెంబడి కొన్నిచోట్ల వాహనాలు నిలిపేందుకు గతంలో విశాఖలో పనిచేసిన పోలీస్ కమిషనర్ దుర్గాప్రసాద్ పలుచోట్ల పార్కింగ్ మార్కింగ్లు వేయించారు.ఆ మార్కింగ్లు ఆ తర్వాత వచ్చిన పోలీస్ అధికారులు పట్టించుకోకుండా వాటికి చేరిపివేయడం జరిగింది.దీని మూలంగా కనీస పక్షం పార్కింగ్ స్థలాలు లేకుండా పోయింది.దీంతో వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల కంటిలో పడి జరిమానాలు చెల్లించుకునే పరిస్థితులు నెలకొన్నాయి.నగర పోలీస్ ట్రాఫిక్ విభాగం కేవలం వాహనదారుల నుండే రంగ్ పార్కింగ్ జరిమానాలు వసూళ్లు చేయడానికే శ్రద్ధ చూపిస్తున్నారు తప్పించి పార్కింగ్ స్థలాలు ఏర్పాటుకు కనీస చర్యలు చేపట్టకుండా బలవంతంగా రంగ్ పార్కింగ్ జరిమానాలు గుంజేస్తున్నారు.నగర పోలీస్ ఉన్నతాధికారులు జీవీఎంసీ కి తగు సూచనలు అందించి పార్కింగ్ స్థలాలు ఏర్పాటుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ కమిషనర్లు అనేక నియమ నిబంధనలను అమలు చేస్తున్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకే దృష్టి పెడుతున్నారు.క్రింది స్థాయి సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలు పేరున జరిమానాలు పెంచే టార్గెట్లు మాత్రం ఇస్తున్నారు.శాశ్వత ప్రాతిపదికన నగరంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటుకు జీవీఎంసీ కి నివేదించడం లేదు.

### పార్కింగ్ సెల్లర్స్ ఆక్రమణలు...

గ్రేటర్ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న పెద్ద వ్యాపార వాణిజ్య సంస్థల భవనాలు నిర్మించేటప్పుడు కస్టమర్ల వాహనాలకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడానికి తప్పనిసరిగా భవన సెల్లర్స్ లో పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేయడానికి ఆదేశాలు ఇస్తూ బిల్డింగ్ ప్లాన్లు మంజూరుచేస్తారు.అయితే ప్రస్తుతం నగరంలో ఉన్న భవనాల క్రింద పార్కింగ్ స్థలాలు చాలా వరకు ఇతర వ్యాపార ప్రయోజనాలు కోసం భవన యజమానులు వాడుకుంటున్నారు.వ్యాపార,వాణిజ్య భవనాలు,అపార్ట్మెంట్ల దగ్గరకు వచ్చే వాహనదారులు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో రద్దీగా ఉన్న రోడ్డుల పైనే వాహనాలను నిలిపివేయడం పరిస్థితి నెలకొంది.గతంలో జీవీఎంసీ కమిషనర్ గా పనిచేసిన రామాంజనేయులు భవనాల పార్కింగ్ సెల్లర్ల పై దృష్టి సారించి వాటిని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బందిచే తొలగింపులు చేయడం జరిగింది.సెల్లర్ల నిబంధనలను అతిక్రమించడం పై నోటీసులు ఇవ్వడం,భారీగా జరిమానాలు విధించడం జరిగింది.ఆయన బదిలీ కావడంతో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా వాహనాల పార్కింగ్ చేసే సెల్లర్లు తిరిగి అక్రమాలకు గురై తిరిగి అక్కడ వ్యాపారాల కేంద్రాలు నడుస్తున్నాయి.కనీసం వాహనాలు పార్కింగ్ చేయడానికి స్థలాలు లేకుండా పోయింది.సెల్లర్ల అక్రమ వినియోగం పై ప్రస్తుతం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్ దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.దీని మూలంగా కొద్దీ శాతం పార్కింగ్ స్థలాలు వాహనదారులకు వస్తాయని చెబుతున్నారు.

### ఫుట్ పాత్లు,పార్కింగ్ స్థలాలు కబ్జాలు...

నగరంలో రోడ్లు కు ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ లు,చిన్న స్థాయి పార్కింగ్ స్థలాలు చాలా వరకు ఫుట్ పాత్ వ్యాపారస్తులు అక్రమంగా ఆక్రమించి ప్రజలు ఫుట్ పాత్ మీద నడవడానికి వీలు లేకుండా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు.ఆపరేషన్ లాంగ్ అమలు చేసి అనేక ఫుట్ పాత్ కబ్జాలు తొలిగించిన కమిషనర్ మళ్ళీ కొన్ని ప్రాంతాల్లో యధావిధిగా మొదలైంది.దీని మూలంగా ఫుట్ పాత్ పై నడవలసిన ప్రజలు రోడ్ల పైన నడవలసిన పరిస్థితి ఏర్పడింది.ఈ ఫుట్ పాత్ వ్యాపారస్తుల నుండి జీవీఎంసీ సిబ్బంది,ట్రాఫిక్ పోలీసులు నెలవారీ మామూళ్లు లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తూ ఫుట్ పాత్ కబ్జాను ప్రోత్సాహిస్తున్నారు.ఫుట్ పాత్ వ్యాపారాలకు అండదండలు అందిస్తున్నారు.జీవీఎంసీ,నగర పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్ పాత్,పార్కింగ్ అక్రమాలను తొలగించడం లేదు..జీవీఎంసీ ఇప్పుడు ఇప్పుడే మల్టీ లెవల్ పార్కింగ్ జగదాంబ సెంటర్లో నిర్మించారు. ఇటువంటి పార్కింగ్ స్థలాలు నగరంలో మరిన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.అప్పటి వరకు నగర ట్రాఫిక్ పోలీసులు వాహనదారుల పట్ల కాస్త కనికరించాలని,రంగ్ పార్కింగ్ జరిమానాలు తగ్గించాలని సీపీ శంఖబ్రతబాగ్చి కి విజ్ఞప్తి చేస్తున్నారు

## జోన్ 2 కమీషనర్ గా పూర్తి స్థాయి భాధ్యతలు స్వీకరించిన ఒమ్మి అయ్యప్ప నాయుడు



**మధురవాడ, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** జీవీఎంసీలో బుధవారం కీలక అధికారుల బాధ్యతల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఇప్పటివరకు మధురవాడ (జోన్-2) ఇంచార్జ్ జోనల్ కమిషనర్‌గా జోన్ 1 కమీషనర్ ఉన్న ఒమ్మి అయ్యప్ప నాయుడును జోన్2 పూర్తిస్థాయి జోనల్ కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు బుధవారం వెలువడ్డాయి. అదేవిధంగా భీమిలి (జోన్-1) కార్యాలయానికి ఇంచార్జ్ జోనల్ కమిషనర్‌గా నాగేంద్రను నియమించ బడ్డారు. ప్రస్తుతం మధురవాడ జోన్‌లో రెవెన్యూ అధికారి గా సేవలందిస్తున్న నాగేంద్ర, కొత్త బాధ్యతలతో పాటు తన ప్రస్తుత విధులను కూడా కొనసాగించనున్నారు.

# నేడు క్రిస్మస్ పర్వదినం..!

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొనే పర్వదినం క్రిస్మస్.గురువారం క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ఉత్తరాంధ్ర జిల్లా అంతటా రెండు రోజుల ముందే పండుగ సందడి నెలకొన్నది. చర్చిలతోపాటు క్రైస్తవుల ఇండ్ల వద్ద క్రీస్తు జననానికి గుర్తుగా నక్షత్రాలను, క్రిస్మస్ ట్రీలను అందంగా అలంకరించారు.అలాగే ఉత్తరాంధ్ర జిల్లాలో చర్చిలన్నింటినీ విద్యుద్దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఆయా చర్చిల్లో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.తూర్పు దేశాల జ్ఞానులకు గొల్లలకు దారి చూపిన దివ్య నక్షత్రాన్ని క్రీస్తు జయంతికి ప్రత్యేక చిహ్నంగా క్రైస్తవులు భావిస్తారు. నాటి నుంచి నేటి వరకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్మస్ స్టార్‌ను ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అదేవిధంగా క్రిస్మస్ ట్రీని అందంగా అలంకరిస్తారు. క్రిస్మస్ చెట్టును ప్యారడైజ్ ట్రీగా కూడా పిలుస్తారు. నిత్యం పచ్చగా ఉంటూ ప్రజలకు సుఖసంతోషాలను ట్రీ పంచుతుందని క్రైస్తవులు నమ్ముతారు.క్రిస్మస్‌కు ముందు రోజు క్రైస్తవులు యేసు క్రీస్తు ను స్తుతిస్తూ అర్ధరాత్రి వరకు జాగరణ పాటిస్తారు.అంధకారంలో ఉన్న ప్రపంచాన్ని వెలుగులుతో నింపడానికి క్రీస్తు మరలా జన్మిస్తున్నారని చాటి చెప్తూ చర్చిల్లో.. ఇండ్లల్లో కొవ్వొత్తులను వెలిగిస్తారు. నక్షత్ర రూపాల్లో ఉన్న సెట్టింగ్‌లు ఇండ్లపై ఎగురవేసిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

# దారపాలెం దోపిడీ కేసును చేదించిన పోలీసులు..

- సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల గుర్తింపు
- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు..!!
- క్రైం పోలీసులు పనితీరు పై సీపీ హర్షం..

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో దారపాలెంలో దోపిడీ దొంగలు ఓ వ ృద్ధురాలని బెదిరించి ఆ ఇంట్లో విలువైన బంగారు నగలను దోచుకున్న కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ కీలక కేసులో సూత్రధారిగా ఓ మహిళ ఉన్నట్లు పోలీసులు నిర్ధారించినట్లు భోగట్టా. ఇద్దరు యువకుల సహకారంతో ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. పశ్చిమగోదావరి జిల్లా రాజోలులో ఇద్దరు యువకులను పోలీసులు పట్టుకున్నట్లు తెలుస్తోంది. అలాగే కీలక సూత్రధారి మహిళను విజయవాడలో అదుపులోకి తీసుకోనట్లు సమాచారం. దారపాలెంలో నివాసం ఉంటున్న వ ృద్ధురాలు ఇంట్లో ఓ తండ్రి కొడుకులు అద్దెకి దిగారు. మూడు సంవత్సరాలుగా వారు ఇంట్లో ఉంటున్నారు. అప్పుడప్పుడు ఆ ఇంటికి ఓ మహిళ వస్తూ ఉండేది. ఆమె కొడుకు కూడా ఆ ఇద్దరితో కలిసి ఉంటున్నాడు.ఆ వృద్ధురాలని మచ్చిక చేసుకుని మహిళపై బాగా నమ్మకం కుదిరింది. అయితే ఆ మహిళ భీమవరంలో నిర్వహిస్తున్న క్యాంటీన్లో పనిచేస్తున్న ఇద్దరు యువకులను పురమాయించి ఆ వ ృద్ధురాలి ఇంట్లో దొంగతనానికి స్కెచ్ గీసింది. అనుకున్నట్లే ఒకరోజు ఆ ఇద్దరి యువకులు మాస్కులు ధరించి అలాగే చేతులకు గ్లోజు ధరించి, నెంబర్ ప్లేట్ లేని వాహనం మీద వచ్చి ఆ వ ృద్ధురాలు ఇంట్లోకి చొరబడి ఆమెను బెదిరించి సుమారు 15 తులాల బంగారు నగలను దోచుకున్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం.. క్రైం పోలీసులు నిందితుల కోసం 5 బ ృందాల తో అన్ని చోట్లాగాలింపు చర్యలు చేపట్టారు. చుట్టూ పక్కల సీసీ కెమెరాలను కూడా పరిశీలించారు. పోలీసులకు ఎటువంటి క్లూ ఇవ్వకుండా నిందితులు చేసిన దొంగతనం కావడంతో వారిని పట్టుకోవడం కోసం పోలీసులు చాలా శ్రమించాల్సి వచ్చింది. కానీ ఎట్టకేలకు సాంకేతిక పరిజ్ఞానంతో ఆ నింది తులను గుర్తించి ఆ ముగ్గురిని వేరు వేరు చోట్ల పోలీసులు అదుపులోకి తీసుకోనట్లు సమాచారం...ప్రస్తుతం వారిని పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

# పెసా మహెూత్సవ్ లో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** పెసామహెూత్సవ్ సందరేగా విశాఖపట్నం పోర్టు స్టేడియంలో బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల గిరిజన సాంస్కృతిక ప్రదర్శనలు ఘనంగా సాగాయి. గిరిజన జీవన విధానం, సంప్రదాయాలు, ఐక్యతను ప్రతిబింబించే న ృత్యాలు, సంగీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.తెలంగాణకు చెందిన గుస్సాడి న ృత్యం, రాజస్థాన్ గవరి న ృత్యం, ఒడిశా ధెంసా గిరిజన న ృత్యం, మహారాష్ట్ర తార్పా వాద్ సంగీతం, గుస్సాడి థింసా న ృత్యం, మధ్యప్రదేశ్ తథియా, బైగా కర్మ-శైలా న ృత్యాలు, జార?ండ్ మర్దానా ఝుమైర్ న ృత్యం, హిమాచల్ ప్రదేశ్ కిన్నౌరి కయాంగ్ న ృత్యం, గుజరాత్ గిరిజన భజన మండలి, తల్వార్ న ృత్యం, ఛత్తీస్‌గఢ్ గౌర్ న ృత్యం, ఆంధ్రప్రదేశ్ థింసా న ృత్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అనంతరం కళాకారులతో అధికారులు బ ృంద చిత్రాలు దిగటంతో పాటు జ్ఞాపికలు అందజేశారు. అలాగే పెసా రన్, కబడ్డీ, ఆర్చరీ పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. సర్టిఫికెట్లు అందజేశారు.



# విశాఖలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్లకు సన్నాహాలు

## వీధి విక్రయదారులతో అన్ని జోన్లలో సమీక్షా సమావేశాలు నిర్వహణ

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** విశాఖ నగర పరిధిలో గల వీధివిక్రయదారుల జీవన భృతిని మెరుగుపరుస్తూ వారికి సంక్షేమాన్ని కల్పించే దిశగా విశాఖ నగరంలో అన్ని మౌలిక సదుపాయాలతో ఆధునికమైన స్మార్ట్ వెండింగ్ జోన్లను అతివేగంగా సిద్ధం చేసి వీధి విక్రయదారులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ నిరంతర కార్యచరణ చేపట్టిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ పిఎమ్.సత్యవేణి పేర్కొన్నారు. బుధవారం ఆమె దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో కలిసి జీవీఎంసీ జోన్ ఫోర్ కార్యాలయంలో, అలాగే అన్ని జోనల్ కార్యాలయాల్లో జోనల్ కమిషనర్లతో కలసి వీధి విక్రయాల లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ పీఎం.సత్యవేణి మాట్లాడుతూ విశాఖ నగర పరిధిలో వాహనాల రాకపోకలకు, పాదచారులకు, రవాణా వ్యవస్థకు అడ్డంకులు లేకుండా విశాఖ నగర సుందరీకరణ, అభివ ృద్ధి దిశగా గత కొన్ని నెలల నుండి ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా రోడ్లపై ,ఫుట్పాతులపై ,జంక్షన్ల వద్ద ఆక్రమిత బడ్డీలను, దుకాణాలను తొలగించడమైనదని , ఈ ఆపరేషన్ లంగ్స్ 2.0 కార్యాచరణ జీవీఎంసీ కమిషనర్ వినూత్న ఆలోచనలతో నగరంలో ఆధునికమైన స్మార్ట్ వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయుటకు గానూ విశాఖ నగర అభివ ృద్ధి దిశగా, వీధివిక్రయదారుల సంక్షేమం దిశగా కార్యాచరణ చేపట్టడమైనదన్నారు. వీధి విక్రయదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ వారికి సంక్షేమాన్ని అందించేందుకుగాను ఈ ఆపరేషన్ లంగ్స్ కార్యాచరణ చేపట్టడమైనదన్నారు. అందుకే ఈరోజు జోన్ 4 కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు,గాజువాక జోన్ లో తాను, జోనల్ కమిషనర్ స్ట్రీట్ వెండింగ్ కమిటీ సమక్షంలో లబ్ధిధారులతో మీటింగ్ నిర్వహించి అన్ని విషయాలను వివరించడం జరిగిందని, అందుకు లబ్ధిధారులు అందరూ సమ్మతించారన్నారు. వీటికి సంబంధించి లబ్ధిధారులకు ధరఖాస్తు ఫారం లు కూడా ఇవ్వడం జరుగుతుందని , అందు తెలియజేసిన విషయాలను క్షుణ?ంగా పరిశీలించి ధరఖాస్తు చేయవలెనని తెలియజేయడం జరిగిందన్నారు.

భారత ప్రభుత్వం వీధి విక్రయదారుల జీవనోపాధి రక్షణ మరియు వీధి విక్రయదారుల నియంత్రణ నిమిత్తం చట్టం 2014 ను విడుదల చేయడమైనదని,ఈ చట్టం ప్రకారం పట్టణాలలో కమీషనర్ ల సహకారం తో వీధి విక్రయదారుల సర్వే, గుర్తింపు కార్డుల జారీ, వెండింగ్ ప్లాన్ ల సర్వే, వెండింగ్ జోన్, వెండింగ్ మార్కెట్ ల ఏర్పాటు చేయాలన్నారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వం యొక్క అజెండా లో భాగంగా మెప్మా వీధి విక్రయ దారుల జీవనోపాధులను మెరుగుపరచడానికి మరియు స్వయం సహాయక సంఘాల కుటుంబాలను ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేకమైన మార్కెట్ స్థలం మరియు ఆకర్షణీయమైన ప్రదేశాన్ని ఏర్పాటు చేయదానికి ఒక విన్నూత్నముగా " స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ " అనే పథకాన్ని ప్రవేశ పెట్టడమైనదన్నారు.. వీధి విక్రయదారుల యొక్క ఉత్పత్తులను మార్కెట్ చేయుటకు స్మార్ట్ స్ట్రీట్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు .దీని నిమిత్తం మార్కెట్ స్థలాన్ని మరియు ఆకర్షణీయమైన ప్రదేశాన్ని ఏర్పాటు చేయాలని ,ఇందుకు సంబంధించి ప్రభుత్వం వారు నెల్లూరు కార్పొరేషన్ లో జి. ఓ. ఆర్. టి. నెం.1005, ఎం. ఏ. యు. డి.(యు బి ఎస్) డిపార్ట్మెంట్, ఇప్పటికే అమలు చేయబడిన విధంగా మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, విశాఖపట్నం లో జోన్ 2 మధురవాడ , 8 వార్డు ఆర్ ఆర్ సెంటర్ వద్ద 70 వ్యాపార యూనిట్లు, జోన్ 6 గాజువాక, 86 వార్డు లో దువ్వాడ ఫ్లై ఓవర్ క్రింద కూర్మన్నపాలెం గ్రామం నందు 70 వ్యాపార యూనిట్లు మరియు జోన్ 4 సూర్యభాగ్, సెంట్రల్ పార్క్ నందు 110 వ్యాపార యూనిట్లను మొదటి దశలో ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లను ఏర్పాటు చేయడానికి నిర?యిస్తూ అతివేగంగా వాటిని సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం అంచనా వ్యయం 1425 కోట్లకు నిధుల పంపిణీ విధానం క్రింది విధంగా ఉంటుందని,జీవీఎంసీ 550 కోట్లు,మెప్మా 450 కోట్లు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 425 కోట్లు లబ్ధిదారులు వాటాగా ఒక్కొక్కరు గా 2.5 లక్షలు చెల్లించ వలసి ఉంటుందని. డైరెక్ట్ పేమెంట్ / బ్యాంకు లోన్ ద్వారా సౌకర్యం ఉంటుందన్నారు.

**ఈ స్మార్ట్ స్ట్రీట్ ల యొక్క ముఖ్య వుద్దేశ్యముల లక్షణాలను వివరించారు.**

సమానమైన రూపకల్పనతో మాడ్యూలర్ ప్రీ ఫ్యాబ్రికేటెడ్ కియోస్కోలు ,సోలార్ విద్యుత్ ద్వారా లైటింగ్ మరియు డిజిటల్ చెల్లింపు సదుపాయాలు కేంద్రీక ృత వ్యర్థ సేకరణ మరియు శానిటేషన్ సౌకర్యాలు వినియోగదారుల కోసం సీటింగ్ ప్రాంతాలు మరియు సి సి కెమెరా పర్యవేక్షణ ,వ్యాపారుల నైపుణ్యాభివ ృద్ధి, ఫస్సయ్ సర్టిఫికెట్ మరియు శిక్షణ కార్యక్రమాలు.

**అర్హతలు** : 18 సంవత్సరాలు వయస్సు నిండి వుండవలెను. సంబంధిత కార్పొరేషన జోన్ లలో వీధి విక్రయాదారులుగా నమోదు కాబడి వుండాలి. గౌరవ కమీషనర్ వారిచే జారీ చేయబడిన స్ట్రీట్ వెండింగ్ కార్డ్ లేదా వెండింగ్ సర్టిఫికెట్ కలిగి వుండాలి. సంబంధిత జోన్ లో గల జోనల్ వెండింగ్ కమిటీ వారు సిఫార్స్ చేసి యుండవలెను.. కమిషనర్, జి.వి.యం.సి వారి ఆదేశముల మేరకు ఈ రోజు జి.వి.యం.సి అన్నీ జోన్ లలో స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ మీటింగ్ లు నిర్వహించడం జరిగిందన్నారు.

అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ చేపట్టిన ఆపరేషన్ లంగ్స్ కార్యాచరణ ద్వారా వీధివిక్రయదారులకు మంచి సంక్షేమం అందుతుందని, జీవీఎంసీ చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని వీధి విక్రయ దారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, అందరికి న్యాయం చేస్తామన్నారు .ఎక్కువ ధరఖాస్తులు వచ్చిన యెడల లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అందరూ జోనల్ కమిషనర్లు లబ్ధిదారులు, ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.




## ఆక్రమణలపై ఉక్కు పాదం



**శృంగవరపుకోట, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ భూములు చెరువులు, ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఇటీవల పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్లో మండలంలోని కిల్తంపాలెం రెవిన్యూలో చెరువులు ప్రభుత్వ భూములు ఆక్రములకు గురయ్యాయని అందిన ఫిర్యాదు మేరకు బుధవారం తాసిల్దార్ శ్రీనివాసరావు మండల సర్వే రామ ఇరిగేషన్ మరియు రెవెన్యూ సిబ్బందితో వెళ్లి పరిశీలించి ఆక్రమణలకు గురైన చెరువులు ప్రభుత్వ భూములను సర్వే చేసి హద్దులు నిర్ధారించి హెచ్చరికబోర్డులను ఏర్పాటు చేయాలని తాసిల్దార్ శ్రీనివాసరావు రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు.

## రామతీర్థం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం




**నెల్లిమర్ల , డిసెంబరు 24, మేజర్ న్యూస్:** రామతీర్థం శ్రీరామస్వామి వ దేవస్థాన అధికారులు, అర్చక స్వాములు నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవికి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు బుధవారం ఆహ్వానం పలికారు. భోగాపురం మండలం ముంజేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమెను కలిసి ఆహ్వానపత్రం అందించారు. రానున్న ముక్కోటి ఏకాదశి, గిరి ప్రదక్షిణ ఉత్సవాల్లో పాల్గొవాలని సాదరంగా ఆహ్వానించారు. రామతీర్థం క్షేత్ర అభివృద్ధిలో భాగంగా అత్యంత కీలకమైన గిరిప్రదక్షిణ రహదారి పనులను ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయించినందుకు ఎమ్మెల్యేకి దేవస్థాన అధికారులు, అర్చకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రహదారి సౌకర్యం వల్ల ఈ ఏడాది గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో దేవస్థాన సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి వై. శ్రీనివాసరావు, ఆలయ అర్చక బృందం పాల్గొన్నారు.

# భోగాపురంలో అవినీతి ప్రకంపనలు




**– రిజిస్ట్రార్ కార్యాలయంపై నెలలో రెండు మార్లు ఏసీబీ దాడులు – సోదాల్లో బారీగా దొరికిన నగదు, బంగారం – దాడులు కొనసాగిస్తామంటున్న ఏసీబీ అధికారులు**

**భోగాపురం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** నిన్న మొన్నటి వరకు ప్రశాంతంగా ఉండే భోగాపురం ఒక్కసారిగా భీకర అవినీతి ప్రకంపనలతో ఉలిక్కిపడుతుంది. ఒకప్పుడు భోగాపురం చరిత్ర తిరగరాస్తే అంతా భోగం.. రాజ వైభోగం.. రాజసానికి మారుపేరే భోగాపురం.. నేడు ఆకాశాన్నంటిన భూముల ధరలే అవినీతి అడుగులను ప్రోత్సహించేలా చేస్తుందంటూ జరుగుతున్న పరిణామాలే సాక్ష్యాలు ఇస్తున్నాయి. భూమి ఒకరిది, అనుభవంలో ఉండేది మరొకరు, రికార్డుల్లో ఉండే పేరు వేరొకరిది.. ఇంతటితో ఆగిపోలేదే? రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎప్పుడో ఆ భూమి ఓ ఆసామి పేరు మీద రిజిస్ట్రేషన్ అయిపోయింది.. మరి ఇంతలా నడిపిస్తున్న ఒక సెంటు భూమికే ఇన్ని అవినీతి మరకలు ఉంటే వందలాది ఎకరాల రికార్డుల తారుమారు వ్యవహారం ఎలా ఉంటుందో ఆ దేవుడికే ఎరుక. భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత కొన్ని నెలలుగా ఇలాంటి అవినీతి ప్రకంపనలు పెచ్చు మీరుతున్నా అరికట్టే నాధుడే లేదు అన్నట్లుగా పలువురు రైతులు బహిరంగంగానే గగ్గోలు పెట్టడం అందరికీ తెలిసిందే. అప్పుడే రంగంలో దిగిన ఏసీబీ అధికారులు భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చేపట్టిన దాడుల్లో విస్తుపోయిన నిజాలు వారికి ఊపిరి పీల్చుకోనివ్వలేదు. గత నెలలో రెండు రోజులపాటు కొనసాగిన ఈ దాడులు సుదీరంగా చేపట్టి పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. నెల రోజులు తిరగకముందే రికార్డుల ఆధారంగా కార్యాలయంలో ఉండే సబ్ రిజిస్ట్రార్ తో పాటు, నలుగురు ఉద్యోగులు, నిత్యం కార్యాలయంలో ఉండే సిబ్బంది ప్రతినిధి అయిన ఆలేటి కనకరాజు ఇంటిపై ఏకకాలంలో దాడులు చేశారు. 14గంటల తరువాత రాత్రి 8 గంటల 45 నిమిషములకు బయటకు వచ్చిన ఏసీబీ అధికారులు దిమ్మతిరిగే ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా ఉలిక్కిపడింది. భోగాపురానికి చెందిన కనకరాజు ఇంట్లో లక్షల్లో నగదు, బంగారం స్వాధీనం చేసుకొని, విలువైన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ నగదు, బంగారం ఇతనిదేనా.. వేరే ఎవరిద్దైనా అస్త్రం ఉందా అనే కోణంలో ఏసీబీ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. అప్పటికే నగదు, బంగారంపై పలు కీలక అంశాలను బయట పెట్టినట్లు సమాచారం. ఇందులో వాటాదారులుగా నాతో పాటు ఒకరిద్దరూ ఉన్నారంటూ అధికారుల ముందు చెప్పిన సంచలన వ్యాఖ్యలు త్వరలో బహిర్గతం కానున్నాయి. సన్నిహితంగా ఉండే డాక్యుమెంట్ రైటర్ల పేర్లు చెప్పినట్లు సమాచారం. ఏసీబీ అధికారులు మరికొద్ది రోజుల్లో ఎలాంటి నివేదిక తయారు చేసి దాడులు నిర్వహిస్తారో వేచి చూడాల్సిందే.



# కట్నం వేధింపులు భరించలేక నవవధువు బల్వన్మరణం

**– పెళ్లయిన మూడు నెలలకే ఉరి వేసుకొని ప్రాణాలు విడిచిన వధువు – ఎరుకొండ ఎస్సీ కాలనీలో విషాదం నింపిన ఘటన**

**పూసపాటిరేగ, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** పుట్టింటి నుంచి మిట్టింటికి వెళ్లిన నవవధువు కట్న కానుకలు వేధింపులు భరించలేక మూడు నెలలకే బల్వన్మరణానికి పాల్పడి మ ృత్యువుడిలోకి చేరిన పుష్ప విగతజీవిగా మారిన విషాద ఘటన మండలంలోని ఎరుకొండ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఎరుకొండ గ్రామానికి చెందిన సొన్టియాన శివతో పూసపాటిరేగ హరిజన కాలనీకి చెందిన పుష్పతో మూడు నెలల క్రితం వివాహం జరిగింది.. వివాహం జరిగిన తర్వాత ఆ నవ దంపతులు అన్యోన్యంగా ఉండాల్సిన సమయంలో కట్నకానుకుల వేధింపులు నవవధువు పుష్పకు ఇబ్బందికరంగా మారాయి. అత్తారింటి నుంచి మూడు లక్షల కట్న కానుకలు తేవాలంటూ అప్పుడే కాపురం కు రావాలంటూ పుష్పను వేధించడంతో పుట్టింటికి పుష్ప వెళ్ళిపోయింది. దీనితో పెద్దమనుషుల సమక్షంలో సర్దు చెప్పి మరలా అత్తారింటికి సాగనంపారు. అయినప్పటికీ అత్తారింటి నుంచి ఒత్తిడిలో అధికం కావడంతో పుట్టింటి వాళ్లకు ఫోన్లు చేసి బాధ భరించలేనని చెప్పి మంగళవారం సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో పుష్ప ఉరివేసుకొని చనిపోయినట్లు పోలీసులకు ఆత్మహత్య చేసుకున్న పుష్ప తల్లి పాండ్రంకి రమ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.



# కొర్లాం పంచాయతీ విభజన తీర్మానం వీగిపోయింది!

**– విభజనకు వ్యతిరేకంగా 203 మంది అనుకూలం ముగ్గురే ! – వీగిపోయిన తీర్మానం. విభజనకు నో చెప్పిన స్థానికులు! – తీర్మానం వీగిపోయినట్టు కార్యదర్శి ప్రకటన!**

మెరకముడిదాం డిసెంబర్ 24 మేజర్ న్యూస్. మండలంలోని కొర్లాం పంచాయతీ విభజనకు స్థానికుల నుంచి చుక్కెదురైంది. విభజన కు సంబంధించి రాజకీయ రంగులు పులుముకున్నాయా! లేదా ! ప్రజలు అభీష్టం మేరకు అధికారుల ప్రతిపాదనను ప్రతిపాదించారా ! అన్నది పక్కన పెడితే, ఇందులో రాజకీయ ప్రోద్భలమే ఎక్కువగా ఉందని గుస గుసలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా బుధవారం పెట్టిన విభజన తీర్మానం మాత్రం ఘోరంగా వీగిపోయింది. ముచ్చటగా ముగ్గురు మాత్రమే అనుకూలం తెలపగా, 203 మంది తీర్మానంను తిరస్కరించారు. కొర్లాం పంచాయతీ నాలుగు గ్రామాల యావత్తు ప్రజలు, ఓటర్లు విభజనను ముక్తకంఠంతో విభజనను వ్యతిరేకించారు. కొర్లాం పంచాయతీ పరిధిలో కొత్తకర్ర, కుంచిగుమడాం, సిరియాలపేట శివారు గ్రామాలున్నాయి. ఈ పంచాయితీ లో పాలకుల వలన ఇప్పటివరకు ఎటువంటి ఇబ్బందులు లేవని ప్రజలు అభిప్రాయంగా ఉంది. అందువల్ల ప్రత్యేక పంచాయతీ ప్రస్తావనే ఇంతవరకూ రాలేదు. ఈ పంచాయతీలో బూర్లె.పార్వతమ్మ కుటుంబానిదే హవాగా ఉందని పబ్లిక్ టాక్. ప్రస్తుతం బూర్లె. పార్వతమ్మ సర్పంచ్ గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమె భర్త వెంకటి నాయుడు చిరకాలంగా రేషన్ డీలర్ గా, కొనసాగుతున్నారు. వీరి కుమారుడు నరేష్ కుమార్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఉంటారు. ఆయన మాట మీద ఇక్కడ అందరికీ గౌరవం.. ప్రతి ఎన్నికల్లోనూ వారి మాటే చెల్లుబాటు అవుతోందని అనడంలో అతిశయోక్తి లేదు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల విభజనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో పంచాయతీలో ఎవరూ కోరకపోయినా, అధికారులు పంచాయితీ విభజనను తెరపైకి తెచ్చారు. కొర్లాం నుంచి " కొత్తకర్ర, కుంచి గుమడాం" లను వేరు చేసి ఆరెండింటినీ ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయ తలపెట్టారు. ఈ పరిణామం వారిని ఒక్కటి చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం కొర్లాం రామమందిరం వద్ద కొర్లాం ,కొత్తకర్ర, సిరియాలపేట, కుంచిగుమడాం గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో గ్రామసభను ఏర్పాటు చేశారు. ప్రస్తుత సర్పంచ్ బూర్లె. పార్వతమ్మతో పాటు, మాజీ సర్పంచ్ బూర్లె. నరేష్ కుమార్, ఎంపీటీసీ సభ్యుడు జె. శ్రీనురాజు, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు. 4 గ్రామాలు నుంచి 206 మంది హాజరయ్యారు. కార్యదర్శి వెంకటరమణ సభ ఏర్పాటు చేసి తీర్మానం ఉద్దేశాన్ని వారికి చదివి వినిపించి ప్రజాభిప్రాయ సేకరణ కోరారు. చేతులెత్తే విధానం ద్వారా అభిప్రాయాలను తెలపాలని సూచించారు. దీంతో గ్రామ సభకు హాజరైన మొత్తం పంచాయతీ ప్రజలు 206 మందిలో 203 మంది విభజనకు వ్యతిరేకంగా ఓటేశారు. కేవలం ముగ్గురు మాత్రమే విభజనకు అనుకూలంగా తెలిపారు. ఈ సందర్భంగా 4 గ్రామాల ప్రజలు ముక్త కంఠంతో మా పంచాయతీలో ప్రాంతీయ విభేదాలు లేవని, అందరిదీ ఒకటే మాట, ఒకటే బాట అని వారు స్పష్టంచేశారు. తామంతా పంచాయతీ విభజనకు పూర్తి వ్యతిరేకమని ఉద్ఘాటించారు. కేవలం ముగ్గురు మాత్రమే అనుకూలంగా చేతులెత్తారు. దీంతో విభజన తీర్మానం వీగిపోయినట్టు పంచాయతీ కార్యదర్శి కంది . వెంకటరమణ ప్రకటించారు. ఇదే విషయాన్ని పై అధికారులకు నివేదించనున్నట్టు పేర్కొన్నారు. కాగా, ఎవరూ కోరకున్నా పంచాయతీ విభజనకు అధికారులు పూనుకోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనివెనుక రాజకీయ కారణాలు ఉండవచ్చునని కొందరు అభిప్రాయపడుతుండగా, అటువంటిదేమీ లేదని అధికార వర్గాలు అంటున్నాయి. ఏదేమైనప్పటికీ, కొర్లాంలో బూర్లె. నరేష్ కుమార్ కుటుంబం అధిపత్యానికి దెబ్బతీయడానికే ఈ విభజన ప్రక్రియను తెరపైకి తెచ్చారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.



# కూటమి సర్కార్ అభివృద్ధిని, వైసీపీదని చెప్పడం హాస్యాస్పదం...

**- చీడివలస రోడ్డు ఘనత కూటమిదే - తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ ఎంపీపీ ప్రతినిధి - రోనంకి నాయుడు**



**నరసన్నపేట, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** వైస్సార్సీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి క ృష?ంనాయుడు అన్నారు.కూటమీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివ ృద్ధి పనుల వద్ద ఫోటోలు తీసుకొని గత ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనులు అని చెప్పడం హాస్యాస్పదం డిస్ట్రిబ్యూటీ కమిటీ చైర్మన్ మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, బైరి భాస్కర్ రావు అన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో 2014 నుండి 19 వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన బగ్గు రమణమూర్తి అనేక అభివ ృద్ధి పనులు చేపట్టారని వివరించారు. 19 నుంచి 24 వరకు అధికారంలో ఉన్న వైసిపి నాయకులు ఎటువంటి అభివ ృద్ధి పనులు చేపట్టకపోవడం ప్రజలందరికీ విదితమే అని అన్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టలేరని క ృష? నాయుడు అన్నారు. కూటమి సర్కార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో అనేక అభివ ృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయని, చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేయడం హాస్యాస్పదమని క ృష?ం నాయుడు అన్నారు. తేదీ 30-04-2025 %+. ా ॄ చీా.309 ౢా=ఽ=ఋ% లో భాగంగ నియోజకవర్గ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి సహకాకారంతో 4 పనులకు గాను నాబార్డ్ నిధులతో 3 కోట్ల రూపాయిలతో పనులు మంజూరు చేసిందని తెలియజేశారు. కోటి రూపాయిలతో చీడివలస టూ దేశవానిపేట వరకు రోడ్డు నాబార్డ్ నిధులతో మంజూరు అయ్యాయని పనులు కూడా పూర్తవుతున్నాయని ఆయన అన్నారు. వైస్సార్సీపీ పోలాకి ఎంపీపీ ప్రతినిధి ఆ పనుల వద్ద ఫోటో తీసుకొని తప్పుడు ప్రచారం చేయడం వైసిపి దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. నరసన్నపేట టిడిపి పార్టీ కార్యాలయంలో, బుధవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో మీరు మాట్లాడారు. పోలాకి మండలం ఎంపీపీ ప్రతినిదీ రహదారి నిర్మాణపనులు( ఛీడివలస గ్రామం నుండి దేశవానిపేట వరకు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేశిన నిధులు అని చెప్పి తప్పుడు కథనలు చెప్పి ప్రారంభించడాన్ని ఖండిస్తు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి క ృషి మేరకు గత 30.04.2025 నాడు నాబార్డ్ నిధులు నుండి కోటి రూపాయిలు నిధులు మంజూరు చేసి సుమారు నేటికీ 80% పనులు పూర్తి చెయ్యడం జరిగింది అని నియోజకవర్గంలో జరుగుతున్న అభివ ృద్ధి- సంక్షేమం చూసి కొంతమంది కనీస పరిజ్ఞానం, విలువలు పాటించకుండ ఇటువంటి తప్పుడు ప్రచారాలు చెయ్యడం చాలా దౌరాగ్యేం అని ఇటువంటి సంఘటనలు ప్రజలు గమనిస్తున్నారని, గత ఎన్నికల్లో బుద్ది చెప్పిన విధంగానే రానున్న ఎన్నికల్లో బుద్ది చెప్పడం జరుగుతుందని ఇకనైన సైకో బుద్ధితో విష ప్రచారం మానుకొని, విలువలతో కూడిన ప్రతిపక్షపాత్ర పాటిస్తూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధికి సహకరించాలి అని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి క ృష?ం నాయుడు , రాష్ట్ర పొందర కూరకుల చైర్మన్ దామోదర్ నర్సింహులు, డిస్ట్రిబ్యూటీ కమిటీ చైర్మన్ మిరియాపల్లి వెంకటప్పల నాయుడు ,శిమ్మ చంద్రశేఖర్ , మండల అధ్యక్షులు అడపా చంద్రశేఖర్ , సీనియర్ నాయకులు సూరపు నారాయణ దాసు , మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సాసుపల్లి క ృష?బాబు, పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు , తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి రావు, బలగ ప్రహర్ష , మాజీ ఎంపీటీసీ యాళ్ల అసిరి నాయుడు ,వార్డ్ మెంబర్ గోలివి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# హమ్మయ్య పోలీసులు స్పందించారు

**- వాహన తనిఖీలపై స్థానికులు హర్షం - ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలని విజ్ఞప్తి - కుర్ర కారు షికారు పై దృష్టి సారించండి - పట్టణ ప్రజలు పోలీసులకు విజ్ఞప్తి**



**నరసన్నపేట, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో కళాశాల జంక్షన్ వద్ద బుధవారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ప్రధానంగా వాహనాలకు గతంలో ఉన్న చలానాలపై ద ృష్టి సారించారు. గత చలానాలను తక్షణమే చెల్లించాలని పోలీసులు ఒత్తిడి చేశారు. వాహన పత్రాలన్నీ వాహనంతో పాటు ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. పట్టణంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించడం ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల పట్టణంలో కుర్రకారు షికారు అధికమైందని, నియంత్రణ లేని వేగంతో ప్రమాదాలకు కారకులవుతున్నారని పోలీసులు ద ృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్లపై అపరిమిత ప్రయాణికులతో ఆటోలు సంచరిస్తున్నాయని, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి యదేచ్ఛగా రోడ్లపై జరుగుతున్న వాహన సంచారాన్ని నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యపై ద ృష్టి సారించాలని, రోడ్లకి ఇరువైపులా పెరుగుతున్న ఆక్రమణలపై పోలీసులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. పండగ సమయం కావడంతో రద్దీ విపరీతంగా పెరుగుతుందని, ట్రాఫిక్ నియంత్రణపై పోలీసు అధికారులు దృష్టి సారించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పట్టణంలో వరుస దొంగతనాలు..

**- భయాందోళనలో ప్రజలు - నిఘా పెంచాలని పోలీసులకు విజ్ఞప్తి**

**నరసన్నపేట, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో మంగళవారం రాత్రి వరుస దొంగతనాలతో దొంగలు హల్చల్ చేశారు. పల్లిపేట జంక్షన్ వద్ద ఉన్న అమ్మ కిరాణా జనరల్ స్టోర్ నందు దొంగలు కిరాణా వస్తువులను సుమారు 15000 రూపాయల నగదును దొంగలించకపోయినట్లు షాప్ యజమాని తెలియజేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రధాన రహదారిలోని రామాలయం ప్రధాన గేటును విరిచి దొంగతనం చేసేందుకు ప్రయత్నించారు. పక్కనే గల ఎరువులు షాపులోనూ, మద్యం దుకాణం నందు కూడా దొంగతనం చేసేందుకు దొంగలు విఫల యత్నం చేశారు. ఈ దొంగతనాలపై స్థానిక పోలీసులకు ఫిర్యాదులు చేసినట్లు యజమానులు తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారా లేదా అనే విషయం బహిర్గతం కాలేదు. పట్టణంలో వరుస దొంగతనాలు జరగడం పట్ల ప్రజలు భయాందోళన గురవుతున్నారు. పోలీసులు నిఘా పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు..







# రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా క్రైస్తవ సోదరసోదరీమణులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, త్యాగం, క్షమ వంటి విలువలు సమాజానికి శాశ్వత మార్గదర్శకాలని పేర్కొన్నారు. మానవత్వానికి ప్రతీకగా నిలిచిన క్రీస్తు జీవితం, ప్రతి ఒక్కరిలో సేవాభావాన్ని, సహనం మరియు శాంతిని పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. క్రిస్మస్ పండుగ ప్రపంచానికి శాంతి, సౌహార్దం, సోదరభావం అనే సందేశాన్ని అందిస్తుందని, ఈ పవిత్ర సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమ ృద్ధి కలగాలని ఆకాంక్షించారు. మతభేదాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా జీవిస్తూ, రాష్ట్ర అభివ ృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రిస్మస్ పండుగ రాష్ట్రానికి సుఖశాంతులు, సమ ృద్ధి తీసుకురావాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

# మాతృత్వం ఒక వరం దత్తత అందుకు మరో మార్గం

**- పలాస మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు**



**పలాస, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మాత ృత్వం అనేది ఒక వరమని... అందుకు దత్తత ద్వారా పిల్లలను పెంచుకోవడం మరో మార్గమని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమీషనర్ ఇ.శ్రీనివాసులు అన్నారు.మహిళాభివ ృద్ధి, శిశుసంక్షేమం,మిషన్ వాత్సల్య జిల్లా బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ సమావేశ మందిరంలో అంగన్వాడీ కార్యకర్తలతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలు నిండిన పిల్లల నుంచి 18 ఏళ్ల వరకు దత్తత తీసుకోవచన్నారు.పాన్ కార్డు ద్వారా మిషన్ వాత్సల్య వెబ్సైట్ ద్వారా పిల్లల దత్తత కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.దత్తత తీసుకున్న తరువాత జిల్లా మెజిస్టేట్ వద్ద దత్తత బిడ్డతో సహా హాజరై దత్తత ద ృవీకరణ పత్రాలు పొందాలన్నారు.దత్తత తీసుకోవాలనుకున్న వారు ఫ్యామిలీ ఫొటోతో పాటు వివిధ ఆదాయ, నివాస వంటి ద ృవపత్రాలు తహసీల్దార్ చే గుర్తించబడినవి అప్లోడ్ చేయాలన్నారు. దత్తత తీసుకున్న తరవాత ప్రతీ ఆరు నెలలకు ఫాల్అప్ విజిట్ ఉంటుందన్నారు.రిజిస్ట్రేషన్ ఫీజు ఆరు వేలు,దత్తత సంస్థకు 50 వేలు రూపాయలు చెల్లించాలని,ఫాల్అప్ ఫీజు కూడా చెల్లించాలన్నారు.దత్తత తీసుకున్న తల్లిదండ్రులు శారీరకంగా,ఆరోగ్యకరంగా, ఆర్థికంగా బాగుండాలని,దీరకాలిక వ్యాధులు,నేరపూరిత కేసులలో దోషిగా ఉంటే వారికి దత్తత ఇవ్వడం చెల్లదన్నారు.ఈ విషయాలను అంగన్ వాడీ కార్యకర్తలు దత్తత తీసుకునే తల్లిదండ్రులకు వివరించి,వారికి మాత ృత్వం దత్తత ద్వారా మరో వరంగా అవకాశం కల్పించడం జరుగుతుందని వారికి చైతన్యపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి.ఓ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ ప్రక్రియలో భవిష్యత్తు కు పెద్దపీట

**-బిల్డింగ్ డిజైన్ లో మార్పులు ఖరారైన వెంటనే త్వరితగతిన నిర్మాణాలు - భవిష్యత్తులో జి 11 అంతస్తులను దృష్టిలో వుంచుకుని స్ట్రక్చరల్ డిజైన్ -స్టేషన్ పశ్చిమ వైపు భాగాన్ని పూర్తి చేసిన తర్వాతే తూర్పు భాగం రైల్వే స్టేషన్ అభివృద్ధి -14 ప్లాట్ ఫామ్ లు, 16 రైల్వే లైనలతో స్టేషన్ పునఃనిర్మాణం**

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** విశాఖ రైల్వే స్టేషన్ పునఃనిర్మాణప్రక్రియలో భవిష్యత్ అవసరాల ద ృష్ట్యా అనేక బహుళ సౌకర్యాల కల్పనకు రైల్వేబోర్డు సుముఖత వ్యక్తం చేసిందని విశాఖ పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో పర్యటించిన ఆయన నిర్మాణప్రక్రియపై అధికారులతో సమీక్షించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైన ఈ ప్రాజెక్టుకు అదనంగా మరిన్ని హంగులు జోడిస్తున్నామని తెలిపారు భవిష్యత్ అవసరాల ద ృష్ట్యా అనేక బహుళ సౌకర్యాల కల్పనకు రైల్వేబోర్డు సుముఖత వ్యక్తం చేసిందన్నారు 8 ప్లాట్ ఫామ్ లని 14 కి పెంచి 16 రైల్వే లైన్లు వచ్చే విధంగా చేయబోతున్నట్లు వివరించారు పశ్చిమ వైపు భాగంలో వున్న చిన్న స్టేషన్ భవనాన్ని తొలగించి అదనపు ప్లాట్ ఫామ్ లను తీసుకువస్తామన్నారు..అది పూర్తయ్యాక జ్ఞానపురం వైపు అతిపెద్ద స్టేషన్ భవనం రూపు దిద్దుకుంటుందన్నారు దానికి ఆనుకొని ఏర్పాటు చేసే పార్కింగ్ లో 350 కార్లు, 1500 బైక్ లను నిలిపివుంచేందుకు అనువైన ప్రదేశం కేటాయిస్తామనన్నారు.ఇప్పుడున్న డ్రైన్లను కూడా మళ్లిస్తామన్నారు అది పూర్తయ్యాక తూర్పు వైపు వున్న ప్రస్తుత ప్రధాన రైల్వేస్టేషన్ భవనం స్థానంలో కొత్తది నిర్మిస్తారని తూర్పు పశ్చిమ రైల్వే స్టేషన్ల భవనాలను ఎయిరో బ్రిడ్జ్ తో అనుసంధానిస్తారన్నారు ప్రస్తుతం వున్న ఎఫ్ఓబి లు మూడు, మూడున్నర మీటర్ల వెడల్పుతో వుండగా వాటి వెడల్పును కనీసం 12 మీటర్లకు పెంచనున్నట్లు తెలిపారు. పునఃనిర్మాణ రైల్వేస్టేషన్ ప్రాజెక్టులో భవిష్యత్ అవసరాల ద ృష్ట్యా,కేంద్ర రైల్వే మంత్రి కూడా జి- 11 అంతస్తుల నిర్మాణాలకు అనుగుణంగా పునాదులు వేయాలనే ప్రతిపాదనలను స్వాగతించారన్నారు.... మొదటి దశనిర్మాణాలు మూడు అంతస్తుల్లో రాబోతున్నట్లు తెలిపారు.....అందుకు తగిన విధంగా స్ట్రక్చరల్ రీ డిజైనింగ్ లో మార్పులను సూచించారని...మరో పది రోజుల్లో అది కాంట్రాక్ట్ ఆమోదం కూడా పొంద బోతున్నాము....భవన ఆక ృతి మరింత ఆకర్షణీయంగా, ఆధునికంగా వుండేలా చూస్తున్నామన్నారు.....కొన్ని మార్పులు వెండార్ తో చర్చించి రైల్వే బోర్డ్ కు, రైల్వే మినిస్టర్ గారికి పంపించడం జరిగిందని దాని మీద తుది నిర్ణయం రావాలన్నారు...అది లభించిన వెంటనే 18 నుంచి 21 నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు వెండార్ సిద్దంగా వున్నారన్నారు పాత నిర్మాణాల తొలగింపు కోసం ఇప్పటివరకూ 20 కోట్లు ఖర్చు అయ్యిందన్నారు కొత్త నిర్మాణాలకు గ్రౌండ్ రెడీ అయ్యిందని తెలిపారు. కొత్త స్టేషన్ నిర్మాణ భవనాల్లో ప్రయాణీకులు ఓవర్ నైట్ స్టే చేసే వారికి విశ్రాంతి వసతి సౌకర్యాలు తీసుకువస్తామన్నారు. బిల్డింగ్ ప్లాన్స్ నిర్ణయమైతే పనులు త్వరగా ప్రారంభమవుతాయన్నారుఎయిర్ పోర్టుల్లో మాదిరిగా ఎగ్జిట్, ఎంట్రీలను ప్రణాళికా బద్దంగా తీసుకువస్తున్నామని, దీని రద్దీ సమయాల్లోగాని , విఐపి ల తాకిడి సమయంలో గాని ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగబోదన్నారు.కార్యక్రమంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖపట్నం డివిజన్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు చలసానిగాంధీ, సి.ఏ.ఓ అంకుష్ గుప్తా, చీఫ్ ఇంజనీర్లు రైల్వే స్టేషన్ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి

**• ముడసర్లోవ గుర్రాల పార్కు పరిశీలన • విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ • నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**





**ఆరిలోవ, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ముడసరలోవ లోని గుర్రాల పార్కు ఏర్పాటును గత ప్రభుత్వం లో తీసుకున్న ఒప్పందంలో లోపాలు ఉన్నందున ఆ టెండర్ ను కౌన్సిల్ లో రద్దుపరిచి మరల రీ టెండర్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా గుర్రాల పార్కు ను తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం . శ్రీ భరత్, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామక ృష? బాబు,13 వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత లతో కలిసి గుర్రాల పార్కు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా నగర మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గుర్రాల పార్కు ఏర్పాటు పై తప్పుడు విధానం వలన ఆ టెండర్లను కౌన్సిల్ లో రద్దు చేయడమైనదని అలాగే మరల రీ టెండర్ పిలిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం గుర్రాల పార్కు ఏర్పాటుకు వ్యతిరేకము కాదని , గత ప్రభుత్వంలో గుర్రాలను మనమే కొనాలని, వాటికి మేత, షెడ్లు, కరెంటు బిల్లు, కేర్ టేకర్ ఖర్చులు జీవీఎంసీ భరించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని, ఇది నిర్వహించేవారు నెలకు 3వేలు రూపాయలు మాత్రమే జీవీఎంసీ కి చెల్లిస్తారని తెలిపారు. ఈ విధానాన్ని తప్పు పట్టడం జరిగిందని మేయర్ తెలిపారు. రీ టెండర్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ పార్కును ఎంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది అందించేందుకు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల సహకారంతో ముందుకెళ్తామన్నారు. పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విశాఖ నగరంలో చేపట్టిన పలు అభివ ృద్ధి పనులలో తీసుకున్న నిర?యాలలో కొన్నిటిని పరిశీలించామని, అందులో భాగంగా ముడసరలోవ ప్రాంతంలో ఎంతో విలువైన 2.5 ఎకరాల విస్తీర?ంలో గల ప్రాంతంలో గుర్రాల పార్కు ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైన పద్ధతిలో లేదని, తక్కువ టెండర్ కుదరకు నిర్వహణ నిమిత్తం అప్పగించడంలో అవకతవకలను గమనించామన్నారు. గుర్రాల పార్కును గుత్తేదారుడు నిర్వహిస్తూ నెలకు జీవీఎంసీ కి రూ. 3 వేలు చెల్లించడం సరికాదని, అందుకే ఈ విధానాన్ని మార్పు చేస్తూ కొత్తగా టెండర్లను ఆహ్వానించాలని సూచించామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గుర్రాల పార్కును అభివ ృద్ధి చేసేందుకు గత ప్రభుత్వం చేసిన టెండర్లను జీవీఎంసీ కౌన్సిల్ రద్దుపరిచి మరల నూతనంగా టెండర్లను పిలిచి అభివ ృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ ముడసరిలోవ లో ఏర్పాటు చేయనున్న గుర్రాల పార్కును 6 కోట్లు హెచ్చించేందుకు గత ప్రభుత్వం నిర?యం తీసుకొని మూడు కోట్ల రూపాయలు ఇప్పటికే గుర్రాల పార్కు పై ఖర్చు పెట్టిందని తెలిపారు. గుర్రాల పార్కు ఏర్పాటుకు వ్యతిరేకము కాదని టెండర్ పిలిచే విధానాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని శాసనసభ్యులు తెలిపారు. అలాగే ముడసరలోవ పార్కు అభివ ృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని, పిల్లలకు స్కేటింగ్ పార్కు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి కేంద్ర ప్రభుత్వం నిధులు తో సుమారు 595 కోట్ల రూపాయలతో పద్మనాభం, మధురవాడ, ఎండాడ తదితర ప్రాంతాల ప్రజలకు 24 %శ% 7 తాగు నీటి పథకాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఒమ్మి సన్యాసిరావు, 13 వ వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, కెల్లా సత్యనారాయణ, బుడుమూరి గోవింద్, గాడి సత్యం, కాకి గంగ రాజు, జక్కన్న, జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు జోనల్ కమిషనర్ శివప్రసాద్, డిడిహెచ్ ఎం.దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్ కె .శ్రీనివాసరావు, టిడిపి నాయకులు , వివిధ పార్టీల కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## డ్యామ్ సేఫ్టీ కమిటి సభ్యునిగా

# ఆచార్య సత్యనారాయణ రెడ్డి

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నీటి వనరుల విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్యామ్ సేఫ్టీ కమిటీ సభ్యునిగా ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు, జియో టెక్నికల్ నిపుణుడు ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందరరేగా ఆచార్య సత్యనారా యణ రెడ్డిని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తన కా ర్యా ల య ం లో అభినందించారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్ 2021 అనుసరించి నూతనంగా ఈ కమిటిని ఏర్పాటు చేశారు. హైడ్రాలజీ, డ్యామ్ సేఫ్టీ రంగానికి చెందిన ముగ్గురు ఆచార్యులను ఈ కమిటీలో నియమించారు. వీరిలో ఒకరు ఆచార్య సత్యనారాయణ రెడ్డి కాగా మిగిలిన ఇద్దరిని ఐఐటి చెన్నయ్ కి చెందిన ఆచార్యులను నియమించారు



# కొన్ని రైల్లు రద్దు

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఎస్ ఏం వి బెంగళూరు రైల్వే స్టేషన్‌లో యార్డ్ ఫ్లెక్సిబిలిటీ మెరుగుపరచడానికి అదనపు షంట్ సిగ్నల్స్ ఏర్పాటు పనుల కారణంగా కొన్ని రైళ్లు పాక్షికంగా రద్దు, మళ్లింపు మరియు నియంత్రణ చేయబడ్డాయి. వివరాలు. పాక్షిక రద్దు పలు రైల్లు మళ్లింపు 12889 టాటా నగర్ ఎస్ ఏం వి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ జనవరి 02 న క ృష?రాజపురం ఎస్ ఏం వి బెంగళూరు మధ్య రద్దు, సత్య సాయి ప్రశాంతి నిలయం స్టేషన్‌కు మళ్లించబడింది. 12890 ఎస్ ఏం వి బెంగళూరు - టాటా నగర్ ఎక్స్‌ప్రెస్ ఎస్ ఏం వి బెంగళూరు బదులు శ్రీ సత్య సాయి ప్రశాంతి నిలయం స్టేషన్ నుండి జనవరి 05న 04:45 గంటలకు ప్రారంభం. 12863 హౌరా -ఎస్ ఏం బి వి బెంగళూరు ఎస్ ఆఫ్ ఎక్స్‌ప్రెస్ జనవరి 02 న కృష్ణరాజపురం ఎస్ ఏం వి బెంగళూరు మధ్య రద్దు. 12864 ఎస్ ఏం వి బెంగళూరు - హౌరా ఎస్ ఆఫ్ ఎక్స్‌ప్రెస్ జనవరి 04 న. ఎస్ ఏం వి బెంగళూరు బదులు బెంగళూరు సిటీ జంక్షన్ స్టేషన్ నుండి 10:15 గంటలకు ప్రారంభం అవుతుంది.

## ఐ.టి విభాగాధిపతిగా ఆచార్య లలిత భాస్కరీ




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇనార్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతిగా ఆచార్య డి. లలిత భాస్కరి నియమితులయ్యారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ నేడు కార్యాలయంలో సంబంధిత ఉత్తర్వులను ఆచార్య డి. లలిత భాస్కరికి అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ మద్యం తయారీపై పోలీసులు, ఎక్సైజ్ సంయుక్త దాడులు

**- నాతవరంలో 1,200 లీటర్ల ఎఫ్.జే.వాష్ ధ్వంసం**



**నాతవరం (అనకాపల్లి), డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నాతవరం ఎస్సై వై.తారకేశ్వరరావు, సిబ్బంది ఎక్సైజ్ పోలీసులతో కలిసి బుధవారం అక్రమ మద్యం తయారీపై దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారం ఆధారంగా నాతవరం మండలం పరిధిలోని పడిమికొండ అటవీ ప్రాంతంలో సంయుక్తంగా జల్లెడ పట్టి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ మద్యం తయారీలో ఉపయోగించే 12 డ్రమ్స్ (సుమారు 1,200 లీటర్లు) ఎఫ్.జే.వాష్ ను గుర్తించి అక్కడికక్కడే పూర్తిగా ధ్వంసం చేశారు. అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా కఠిన నిఘా కొనసాగుతుందని, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## తప్పుడు సేల్ డాక్యుమెంట్లు సృష్టించి భూ ఆక్రమణకు ప్రయత్నించిన వ్యక్తి అరెస్టు

**- రిమాండ్‌కు తరలింపు**



**పరవాడ, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, తిక్కవాని పాలెంలో తప్పుడు సేల్ డాక్యుమెంట్లు స ృష్టించి భూ ఆక్రమణకు ప్రయత్నించిన వ్యక్తిని మంగళవారం స్థానిక పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పరవాడ సీఐ మల్లికార్జునరావు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిక్కవానిపాలెం గ్రామానికి చెందిన తిక్కాడ సత్యనారాయణ తండ్రి అప్పన్న అనే వ్యక్తి, తనను తాను చేపల సత్యనారాయణ తండ్రి పరదేశిగా తప్పుడు ధ్రువీకరణ పత్రాలు చూపించుకుంటూ, తిక్కవానిపాలెం గ్రామానికి చెందిన 6.86 ఎకరాల భూమికి సంబంధించి తప్పుడు సేల్ డాక్యుమెంట్‌ను నమోదు చేయించి, ఆ తప్పుడు డాక్యుమెంట్ ఆధారంగా ఫిర్యాదిదారు ఎం సత్యనారాయణకు చెందిన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు వెల్లడించారు. ఫిర్యాది రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసి కూలంకషంగా దర్యాప్తు చేపట్టి ఆధారాలు సేకరించామని తెలిపారు. తమ దర్యాప్తులో, నిందితుడు ఆధారంగా చూపించిన లింక్ డాక్యుమెంట్‌కు చెందిన మొత్తం భూమిని 1998 నాటికే అసలైన వారసులు విక్రయించినారని ఇక ఎటువంటి భూమి ఆ డాక్యుమెంట్ ప్రకారంగా మిగిలి భూమి లేకపోయినప్పటికీ, లేని భూమికి తప్పుడు డాక్యుమెంట్లు స ృష్టించి వాటి ఆధారంగా ఫిర్యాది భూమిని ఆక్రమించేందుకు నిందితుడు ప్రయత్నించినట్లు ఆధారాలు లభించాయన్నారు. ఈ నేపథ్యంలో నిందితుడు తిక్కాడ సత్యనారాయణను అనకాపల్లి పట్టణంలోని సుంకరమెట్ట ప్రాంతంలో అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం 11వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, అనకాపల్లి ఎదుట హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో అతడిని అనకాపల్లి సబ్‌జైలుకు తరలించడమైందని తెలిపారు. తప్పుడు డాక్యుమెంట్ స ృష్టించి భూ ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందరరేగా సీఐ తెలిపారు. ఎవరు భూ ఆక్రమణకు పాల్పడిన చట్ట పరిధిలో శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# తల్లిదండ్రుల సివిల్ స్కోర్ చూడకుండా విద్యా రుణాలు మంజూరు చెయ్యాలి

**- యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి ,డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** తల్లితండ్రుల యొక్క సివిల్ స్కోర్ చూడకుండా త్వరతగతిన విద్యార్థులకు విద్యా రుణాలు మంజూరు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ బ్యాంక్ అధికారులకు సూచించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ (డి.సి.సి.) మరియు బ్యాంకు రుణాలపై జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డి.ఎల్.ఆర్.సి) 2 వ త్రైమాసిక జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టరు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులకు, సూర్య ఘర్ సోలార్ రూఫ్ టఫ్ కు, పరిశ్రమలకు మరియు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ ఉపాధిరంగాలకు మరియు స్వయం సహాయక బృందలకు త్వరతగతిన రుణాలు మంజూరు చేసి లక్ష్యాలకు మించి రుణాలు మంజూరు చెయ్యాలని, విద్యా రుణాలకు యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకు అధికారులకు తెలిపారు. జిల్లాలో బ్యాంకులు లక్ష్యాలకు మించి రుణాలు మంజూరు చెయ్యాలని తెలిపారు. బ్యాంకులు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ మరియు విద్యా, సోలార్ రూఫ్ టఫ్, ఉపాధి రంగాలకు లక్ష్యాలకు మించి రుణాలు మంజూరు చెయ్యాలని జిల్లా కలెక్టరు బ్యాంకు అధికారులను ఆదేశించారు. నిరర్థక బ్యాంకు ఖాతాలలో గల నగదు కు సంబంధికులను గుర్తించి అందజేయాలని తెలిపారు. సదరు ఖాతాదారులను గుర్తించుటకు డి.ఆర్.డి.ఎ., మెప్మా మరియు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సహకారం తీసుకోవాలని ఆమె తెలిపారు. పశు సంవర్ధక, డైరీ, మత్స్య పరిశ్రమలలో కాలానుగుణంగా ఉత్పత్తి సాధించే రంగాలకు ఆర్థిక చేయూత నివ్వాలన్నారు. ఆయా శాఖల అధికారులు బ్యాంకు అధికారులు సమన్వయంతో వ్యవసాయ, అనుబంధ రంగ రైతులను మరియు స్వయం సహాయక బృందలను ప్రోత్సహించాలన్నారు. కౌలు రైతులకు కూడా వ్యవసాయ రుణాలు అందించాలని, ఇ క్రాప్ ఆధారంగా వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు అందించాలని తెలిపారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న వస్తువులకు బ్రాండింగు, మార్కెటింగు సౌకర్యం కల్పించాలని తెలిపారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. సత్యనారాయణ గత సమావేశంలో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యలను, రుణ ప్రణాళిక అమలు నివేదికను పవర్ పాయంట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ జీతేంద్ర శర్మ, ఆర్.బి.ఐ ఎల్.డి.ఒ. నవీన్ కుమార్, ఏ పి జి బి రీజినల్ మేనేజర్ సతీష్, డిఆర్డిఎ, పథక సంచాలకులు కె.శచీదేవి, జిల్లా పశుసంవర్ధకశాఖా అధికారి మోహన్ రావు, జిల్లా మత్సశాఖ అధికారి విజయ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లంకెలపాలెం లో వ్యక్తి దారుణ హత్య



పరవాడ, డిసెంబర్ 24, మేజర్ న్యూస్: లంకెలపాలెం వినాయక నగర్ కాలనీ పార్కు సమీపంలో అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి చెంది ఉండడం గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతి చెందిన వ్యక్తి అగనంపూడి కి చెందిన ఈగల వెంకు నాయుడుగా గుర్తించారు. ఇతను గాజువాక లో గల ఒక జిమ్ లో కోచ్ గా వ్యవహరిస్తున్నాడని మృతుని బంధువులు తెలిపారు. విశ్వసనీయ సమాచార ప్రకారం అగనంపూడి కిచెందిన వెంకీ నాయుడు మంగళవారం రాత్రి స్నేహితులతో కలిసి మద్యం సేవించాడని తర్వాత జరిగిన గొడవలోనే గుర్తు తెలియని వ్యక్తులు బలమైన రాళ్లతో దాడి చేయడంతో మృతి చెందాడని ప్రాథమిక నిర్ధారణ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, క్లూస్ టీం ఆధారాలను సేకరించేందుకు తనిఖీలు నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టార్టం కు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫిజియోథెరపీ మెడికల్ క్యాంపులు ప్రారంభించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి,డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచిత ఫిజియోథెరపీ మెడికల్ క్యాంపు నకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామక ృష?. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ సీనియర్ ఫిజియోథెరపీ డాక్టర్ ప్రియాంక ప్రోత్సాహంతో ది అబిలిటీ పీపుల్, విశాఖపట్నం సహకారంతో మరియు రోటరీ క్లబ్ ఆఫ్ అనకాపల్లి భాగస్వామ్యంతో, ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ డి య్యంహెచ్ ఓ, డి సి హెచ్ ఎస్ , సూపరిండెంట్ మరియు జిల్లా ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ సభ్యుల సహకారంతో మరియు వివిధ కార్పొరేట్ హాస్పిటల్ నుంచి వచ్చిన వైద్యులచే ఈ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారని మరియు వికలాంగుల కోసం ఆరోగ్య నిపుణులు చే ప్రత్యేక పరీక్షలు నెరవేస్తూ మరియు దీరెకాలిక సమస్యలతో బాధపడే వారికి నడుము, ముడుకులు, పక్షవాతం ఉన్నవారికి ఫిజియోథెరపీ పై అవగాహన కలిగించి అవసరమైన వారికి వైద్య సేవలు అందిస్తున్నారు అన్నారు. అలాగే ది అబిలిటీ పీపుల్ వారి సహకారంతో క ృత్రిమ అవయవాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఇది ఎవరికైతే అవసరం ఉందో ఈ సంస్థ ద్వారా ఇచ్చే అవకాశం ఉందని ఉన్నారు. ఫిజియోథెరపీ ద్వారా పక్షవాత పేషెంట్లు కూడా త్వరగా మెరుగయ్యే అవకాశం ఉందని, వారు అశ్రద్ధ చేయకూడదని అన్నారు. జిల్లా ఎన్టీఆర్ హాస్పిటల్ కూడా రోజు ఫిజియోథెరపీ డాక్టర్ అందుబాటులో ఉన్నారని అవసరమైన వాళ్ళు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకుని మెరుగైన జీవనం సాగిస్తారని, ఈ కార్యక్రమానికి పాల్గొన్న డాక్టర్లు అందరికీ అభినందనలు తెలిపారు.

## శారదానదిలో పడి వ్యక్తి మృతి

**- కశింకోటకు చెందిన పూజారి వెంకట రమణగా గుర్తింపు**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పట్టణ పోలీసులు**



అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్ న్యూస్: పట్టణంలోని శారదానది వంతెనపై నుంచి నదిలో పడి కశింకోటకు చెందిన ఆజాద్ డిఫెన్స్ అకాడమి వ్యవస్థాపక నిర్వాహకుడు పూజారి వెంకట రమణ (47) మ ృతి చెందాడని పట్టణ ఎస్ఐ సింగంపల్లి భాస్కరరావు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో కశింకోట నుంచి అనకాపల్లిలో పనుందంటూ తనఅకాడమిలోని విద్యార్థి త్రినాధుతో కలిసి ద్విచక్ర వాహనంపై కలిసి వచ్చారు. కాగా శారదా బ్రిడ్జి వద్ద ఉందామంటూ నువ్వు వెళ్లి సమోసాలు తీసుకురా అని నన్ను పంపారని చెప్పారని, తిరిగి వచ్చి చూసేసరికి బ్రిడ్జి మీద లేరని త్రినాథ్ తెలిపారు. శారదానదిలో ఎవరో పడిపోయారని స్థానికులు 100 ఫోన్ చేయగా సమాచారం అందుకున్న పట్టణ ఎస్ఐ భాస్కరరావు తన సిబ్బంది హెచ్సీ శ్రీను, హెచ్సీ శేషు కుమార్ లతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని యువకుల సహాయంతో మ ృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. అనంతరం సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మ ృతదేహం వద్ద బోరున విలపించారు. మ ృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు కలరు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నామని పొలుసుల తెలిపారు.




## అమ్మవారి ఆభరణాల దొంగ దొరికాడు



**పాలకొండ, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** పట్టణంలో కొండాపురం కూడలి సమీపంలో ఉన్న గాయత్రి మంత్రాలయం లో కలంకలం రేపిన అమ్మవారి ఆభరణాలు చోరీ చేసిన వ్యక్తిని పోలీసులు బుధవారం పట్టుకున్నారు సిఐ ఏ ప్రసాదరావు ఎస్సై ప్రయోగమూర్తి లు స్థానిక విలేకరులకు వెల్లడించారు మంగళవారం పాలకొండ పట్టణానికి చెందిన ఎన్ ఎస్ ఎన్ కాలనీకి చెందిన పసల చిన్నారావు దుర్గ దంపతులు అమ్మవారి దర్శనానికి వెళ్లి ఎవరు లేకపోవడం గుర్తించి అమ్మవారి విగ్రహం అలంకరించిన బంగారు ఆభరణాలను చోరీ చేసి పరార్ అయినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు చిట్టిబాబు గుర్తించి బయటకు వచ్చి కేకలు వేయడంతో సమీపంలో ఉన్న వ్యక్తులు చోరీకి పాల్పడిన వ్యక్తుల ఆచూకీ తెలిపారు ఈ విషయాన్ని స్థానిక పోలీస్ వారికి ఫిర్యాదు చేయడంతో తాము కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా బుధవారం ఉదయం వీరఘట్టం జంక్షన్లో చోరీకి పాల్పడిన భార్యాభర్తల ఇద్దరూ మోటారు సైకిల్ పై దొంగలించిన ఆభరణాలను విక్రయించేందుకు వెళ్తున్న సమయంలో వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి దొంగలించిన 24 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరితోపాటు ఎస్సై ప్రయెగమూర్తి,పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలి

**- పాలకొండ డి.ఎస్.పి ఎం రాంబాబు వెల్లడి**

**- పోలీస్ స్టేషన్ పనితీరు పరిశీలించిన డి ఎస్ పి రాంబాబు**

**- ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ కు సూచనలు, సలహాలు అందజేత**




**గరుగుబిల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని పాలకొండ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం రాంబాబు అన్నారు.వార్షిక తనిఖీలలో భాగముగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పని తీరును చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వి తిరుపతి రావుతో కలిసి బుధవారం డీ ఎస్ పి రాంబాబు పరిశీలించారు.ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ కేంద్రం,రికార్డురూము, కంప్యూటర్ రూము, ప్రాపర్టీ భద్రపరిచే రూములను, రికార్డులు,పెండింగ్ కేసుల వివరాలు క్షుణ్ణంగా పరిశీలిం చిన అనంతరం ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ కు తగు సూచనలు సలహాలను అందజేశారు.అదే విధంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంత రం పోలీసుస్టేషన్ పరిసరాలు పచ్చ దనం,పరిశుభ్రతతో ఉండేలా తగు చర్యలు చేపట్టాలని ఎసఐషేక్ ఫకృద్దీన్‌కు డిఎస్‌పి రాంబాబు సూచించారు.అనంతరం డిఎస్‌పి ఎం రాంబాబు మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు మరింత అప్రమ త్తంగా ఉండేలా గ్రామ పంచాయతీల పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని పేర్కొన్నారు.గంజా యి,నాటుసారా అక్రమ రవాణా నియంత్రణకు ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ తో పాటు పోలీస్ సిబ్బందికి డి ఎస్ పి రాంబాబు తెలి యజేశారు. ఈపరిశీలనలో చినమే రంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వి తిరుపతిరావు, స్థానిక ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్, హెడ్ కానిస్టేబుల్ ఎన్ ఈశ్వరరావు, అన్నెం బాబ్జీరావు, చిన్నారావు,తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో భావితరాలకు మంచి ఆహారం అందిద్దాం..

**- రసాయనిక, పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలి**

**- అడిషనల్ డీపీఎం ప్రవీణ్ కుమార్ - మక్కువలో ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక కన్వెర్జెన్సీ సమావేశం**



**మక్కువ, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రకృతి వ్యవసాయాన్ని రైతులందరూ చేయాలని అడిషనల్ డిపిఎం ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు మక్కువ మండలం వెలుగు కార్యాలయంలో అడిషనల్ డిపియం ప్రవీణ్ కుమార్, సెర్ప్ ఏపిఎం జయకుమార్, ఎఇఓ వెన్నెల ప్రకృతి వ్యవసాయ నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ వార్షిక ప్రణాళిక కన్వెర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అడిషనల్ డిపిఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ , హార్టికల్చర్, సెర్ప్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఒకే లక్ష్యంతో పని చేయాలన్న ఉద్దేశంతో ఈ కన్వెర్జెన్సీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మాకంగా ప్రకృతి వ్యవసాయంపై ముందుకు వెళ్లాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్న నేపథ్యంలో రైతులందరు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని కోరారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం తగ్గించాలని సూచించారు. ఏడాది పొడుగునా నేలను కప్పి ఉంచాలన్నారు. మన భావి తరాలకు మంచి నేలను, మంచి ఆహారాన్ని, మంచి వాతావరణాన్ని అందించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంతోనే మన జీవనదారమని, ప్రకృతి వ్యవసాయం మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. అందుకు ఈ సందర్భంగా ఖరీఫ్ సీజన్ కు సంబందించి రైతుల వివరాలు సేకరించాలని మహిళా సంఘాలకు తెలిపారు. రైతులు పండించే పంటలకు అనుగుణంగా గ్రామ స్థాయాలో వవిఓఏ, ఆర్ ఎస్ కె ఇంచార్జిలు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సహకరించాలన్నారు. ప్రతీ కుటుంబం పెరటి తోటలు వేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెన్నెల, ఏపీఎం జయ కుమార్ , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉర్లక నాగార్జున, మరడాన శ్రీరాములు, వెలుగు సీసీలు ఆర్ ఎస్ కె ఇంచార్జీలు, విఓఏలు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**: ఐటీడీఏ ఏపీవో జి.చినబాబు**



**సీతంపేట, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** శాస్త్ర సాంకేతిక అంశాలపై విద్యార్థులు మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. బుధవారం సీతంపేట బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన అన్వేష సైన్స్ ఫెస్ట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలోని 53 పాఠశాలల నుంచి 290 ప్రాజెక్టులు రావడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అదే విధంగా ఇటువంటి సైన్స్ ఫెస్ట్ నిర్వహించడం వలన విద్యార్థుల్లో సాంకేతిక అంశాలపై జ్ఞానం పెరుగుతుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల మధ్య స్నేహ బంధంతో పాటు విజ్ఞానం విస్తరణ జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఇటువంటి సైన్స్ ఫెస్ట్ కార్యక్రమాలను ఐటీడీఏలో ప్రతి ఏటా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా 7 అంశాల్లో నిర్వహించిన సైన్స్ ఫెస్ట్ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అదే విధంగా క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. టీచర్స్ విభాగాల్లో నిర్వహించిన ప్రాజెక్ట్ లకు కూడా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డీడీ అన్నదొర, డిప్యూటీ డిఈవో గున్ను రామ్మోహనరావు, ఏటిడబ్ల్యువోలు మల్లికార్జునరావు, సూర్యం, పీఎంఆర్సి స్టాఫ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా జరిగిన ఏపీఎన్జీజీవో పార్వతీపురం జిల్లా ఎన్నిక

పార్వతీపురం/ సీతానగరం మేజర్ న్యూస్ డిసెంబర్ 24: ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుసంఘం పార్వతీపురం మన్యం జిల్లాఎన్నికలు బుధవారంనాడు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా నామినేషన్ ప్రక్రియలో ఈరోజు సింగల్ సెట్ నామినేషన్లు రావడం తో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారి టి . శ్రీధర్ బాబు సహాయ ఎన్నికల అధికారి ఆవుసురేష్ లుప్రకటించారు. ఒక్కొక్క నామినేషన్ రావడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ప్రకటించడంతో జిల్లా ఎన్జీవో సంఘంలో వారంతా బాధ్యతలను చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏపీ ఎన్జీఓ నూతన ప్రెసిడెంటుగా జి.వి.ఆర్.ఎస్.కిషోర్ (మెడికల్) , అసోసియేట్ ప్రెసిడెంటుగా జి. సూర్యనారాయణ (మెడికల్ ) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి.రామ కృష్ణ ( పంచాయితీ రాజ్) , టి.వెంకట నాయుడు




(మెడికల్) ఏస్ భాస్కర రావు ( ట్రెజరీ) వై.జయ ప్రకాష్ (పంచాయితీ రాజ్) పి సురేష్ కుమార్ కుమార్(ట్రెజరీ), వైస్ ప్రెసిడెంట్ ( మహిళ ) గా ఎస్ పద్మ ( జి ఎస్ డబ్ల్యు ఎస్)కార్యదర్శి గా కె రంగాచారి ( ఎడ్యుకేషన్ ) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె విజయ్ కుమార్(కమర్షియల్ టాక్స్) జాయింటు సెక్రటరీలుగా వి. శ్రీనివాసరావు ( ఐటిడి.ఏ ) సి హెచ్. శంకరరావు , వి గణపతిరావు (ఎడ్యుకేషన్) , పి చంద్ర శేఖర్ ( ఇరిగేషన్) ఎం శ్రీధర్ ( డి ఎస్ హెచ్) జాయింటు సెక్రటరీ మహిళ గా రేఖా వాణి మహిళా శిశు సంక్షేమ శాఖ కోశాధికారిగా పి .పద్మ( ట్రజరి ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఎన్నికల పరిశీలకులుగా ఏ . రంజిత్ నాయుడు(రాష్ట్ర కార్యదర్శి) వ్యవహరించారు. నామినేషన్ కార్యక్రమం ముందుసుమారు 700 ఉద్యోగులుతో పట్టణంలోభారీర్యాలీ నిర్వహించారు. ఎరుపు జండాలతో నగరంఅంతా అలంకరించారు. ఈసమావేశంలో విజయనగరము జిల్లా ఏపీన్జిజిఓ ఉపాధ్యక్షులు కె బి శ్రీనివాస రావు, కె . ఆదిలక్ష్మి, జాయింటు సెక్రటరీ ఆర్. స్వప్న పాల్లొన్నారు . పూర్వపు నాయకులు రామ్మూర్తినాయుడు సంగమేశ్వరరావు, త్రినాథం,జగన్నాధం నాయుడులు పాల్గొన్నారు.రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ విద్యాసాగర్, కామ్రేడ్ డివి రమణల ఆదేశములు ప్రకారం ప్రతి కార్యాచరణను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తెర్లాం తాలూకా యూనిట్ అధ్యక్ష లు ఎన్ నాగేశ్వరరావు పార్వతీపురం , కురుపామ్, పాలకొండ, సాలూరు తాలూకా నాయకులు, టౌన్ ప్రెసిడెంట్ దుర్గా ప్రసాద్ , జొన్నాడ విక్టర్, మధు, జయ గౌడ్ గారు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల వాతావరణంలో భారీ ఎత్తున జనాలతో నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి ఉద్యోగులు పాల్గొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కిషోర్ ను జిల్లా కేంద్రంలోని, జిల్లాలోని 15 మండలాలకు చెందిన ఉద్యోగులంతా అభినందనలు తెలిపారు. కిషోర్ చేసిన సేవలు వలన ఆయన ఎల్లప్పుడూ పార్వతీపురంజిల్లాకు ఏపీ ఎన్జీఓ సంఘం అధ్యక్షులు నాయకునిగా కొనసాగాలని వారంతా కోరుకుంటూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు

# సాయి తీర్థ్ థీమ్ పార్క్‌లో గ్రాండ్ న్యూ ఇయర్ వేడుకకు షిర్డీ సిద్ధం

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** షిర్డీలోని సాయి తీర్థ్ భక్తి, సాంస్కృతిక అనుభూతులను సమన్వపరిచే ప్రముఖ ఆకర్షణ తన తొలి న్యూ ఇయర్ వేడుకగా 'మిడ్‌నైట్ మ్యాజిక్: గ్రాండ్ న్యూ ఇయర్ సెలబ్రేషన్' నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఈ వేడుక, షిర్డీ అనే ఆధ్యాత్మిక రాజధానిలో న్యూ ఇయర్‌ను భక్తులు, సందర్శకులు అనుభవించే విధానంలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనుంది. సంప్రదాయంగా విశ్వాసం, దర్శనానికి ప్రసిద్ధిగాంచిన షిర్డీ, ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులను ఆహ్వానిస్తుంది. వీరిలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కరా?టక, తమిళనాడు వంటి దక్షిణ భారత రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా ఉంటుంది. 'మిడ్‌నైట్ మ్యాజిక్' ద్వారా, సాయి తీర్థ్ ఈ సందర్శకులకు ఆధ్యాత్మికత, సంస్కృతి వేడుకల సమ్మేళనంతో కూడిన, కుటుంబమంతా కలిసి ఆనందించగల అర్థవంతమైన ఉత్సవాత్మక న్యూ ఇయర్ అనుభూతిని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. న్యూ ఇయర్ ఈవ్ సందరరేగా నిర్వహించనున్న ఈ కార్యక్రమం, ఆలోచనాపూర్వకంగా రూపొందించిన సాయంత్రాన్ని హామీ ఇస్తోంది. ఇందులో మునిగిపోవడానికి అనువైన




ఆకర్షణలు, లైవ్ వినోద కార్యక్రమాలు, సంబరాత్మక అనుభవాలు ఉత్సాహభరితమైన మిడ్‌నైట్ క్షణం ఉంటాయి. న్యూ ఇయర్ సందరరేగా షిర్డీలోనే బస చేసే సందర్శకులకు ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తూ, షిర్డీ ఆధ్యాత్మిక సారాన్ని సముచితంగా ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం రూపకల్పన చేయబడింది.

## అమరావతిలో వార్షిక నివేదికలపై సమీక్ష సమావేశం

### – సమీక్ష నిర్వహించిన పియుసి చైర్మన్ కూన రవికుమార్



**ఆమదాలవలస, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అమరావతిలో అసెంబ్లీ కమిటీ సమావేశ కార్యాలయంలో స్వఛ్ ఆంధ్రా కార్పొరేషన్, ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్, పోలీస్, హౌసింగ్ కార్పొరేషన్, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులతో పియుసి చైర్మన్ కూన రవికుమార్ బుధవారం వార్షిక నివేదికలు, జనరల్ ఆక్టివిటీస్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ కార్పొరేషన్లు గత ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాలు, అమలైన పథకాలు, సాధించిన పురోగతి, ఎదురైన సమస్యలు తదితర అంశాలపై ఆయన విస్తృతంగా సమీక్షించారు. ఈ సందరరేగా రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు నేరుగా ఉపయోగపడే విధంగా కార్పొరేషన్ల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా అమలుకావాలని సూచించారు. పారదర్శకత, బాధ్యతాయుత పాలనతో పాటు నిరీ?త లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సంబంధిత కార్పొరేషన్ల ఉన్నతాధికారులు పాల్గొని తమ శాఖల వార్షిక నివేదికలను సమర్పించి, భవిష్యత్తు కార్యాచరణపై వివరణ ఇచ్చారు.

## సంగమేశ్వర జాతర కోసం నిర్వహణ ఏర్పాట్లు



**ఆమదాలవలస, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి సమీపంలో గాజుల కొల్లివలస లో ఉన్న శ్రీ సంగమేశ్వర ఆలయం వద్ద ప్రతి ఏడాది సంక్రాంతికి భారీ ఎత్తున జాతర నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి యాత్రికులు వచ్చి ఆనందంగా గడుపుకుంటారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన శ్రీ సంగమేశ్వర జాతర ప్రతి ఏడాది ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సంక్రాంతికి కూడా సంగమేశ్వర జాతరను ఘనంగా నిర్వహించేందుకు నిర్వహణ కమిటీ తగిన ఏర్పాట్లను చేస్తుంది. అందులో సంగమేశ్వర ఆలయం దిగువన జాతర నిర్వహణ కోసం తగిన వసతి గదులను, ఇతర సౌకర్యాలను అందించేందుకు కమిటీ ఎప్పటినుంచే నిర్మాణ పనులను ప్రారంభించింది. జాతరను సక్రమంగా నిర్వహించేందుకు కొంతమంది కమిటీ సభ్యులుగా ఏర్పడి ఈ పనులను చేస్తున్నారు. జాతరలో పారిశుధ్యం మేరకు ఒక కావలసిన సామాగ్రి, తాగునీరు, విద్యుత్ దీపాలు, ప్రథమ చికిత్స కేంద్రాలను అందుబాటులోకి తెచ్చేందుకు ఈ నిర్మాణ పనులను చేపడుతున్నారు.

## డ్రగ్స్ కు వ్యతిరేకంగా నౌపడ లో ర్యాలీ

### – డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి

### : టెక్కలి సిఐ శ్రీనివాసరావు




**సంతబొమ్మాళి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో బుధవారం నౌపడ పోలీస్ స్టేషన్ పరిధిలో అభ్యుదయ సైకిల్ యాత్ర నిర్వహించారు. "జీవితం చాలా విలువైనది, డ్రగ్స్ బారిన పడకండి అనే నినాదంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, పోలీస్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సైకిల్ యాత్రలో భాగంగా నౌపడ పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ కూడలి వరకు భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అవగాహన కల్పించేందుకు టెక్కలి సిఐ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు వ్యక్తిని మాత్రమే కాదు, కుటుంబాన్ని సమాజాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని, డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో యువత, విద్యార్థులు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూ, ప్రజలు ఎక్కడైనా డ్రగ్స్ అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమ సుందర రావు, నౌపడ సంతబొమ్మాళి ఎస్సైలు నారాయణ స్వామి, సింహాచలం, నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, కూటమి నాయకులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్



**ఆమదాలవలస, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** జిల్లాలో పలు ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను మాజీ స్పీకర్, వైయస్సార్సీపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం బుధవారం పరామర్శించారు. ఆమదాలవలస మండలం రామచంద్రాపురం గ్రామంలో ఇటీవల రోడ్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గాలాల రామారావును పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ కోడలు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. బూర్జ మండలం కొల్లివలస గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్త కొండలరావు భార్య ఇటీవల రోడ్ ప్రమాదంలో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. సరుబుజ్జిలి మండలం రావివలస గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తవిటినాయుడు భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మన్యం జిల్లా పాలకొండ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్ల ప్రతాప్ ఇటీవల మృతి చెందారు. పాలకొండలోని ఆయన నివాసంలో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయా కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పలరాజుపై తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలి

### – దేవరాపల్లిలో సిపిఎం కార్యకర్తలు ఆందోళన




**దేవరాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజుపై ప్రభుత్వం, పోలీసులు పెట్టిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. అయనపై ప్రమాదకర నివారణ సెక్షన్ 3 (1) కింద బూట్లెగ్గర్స్ డకాయిట్స్, డ్రగ్ నేరస్థులు, గూండాల కార్య కలాపాలు,అనైతిక ట్రఫిక్ నేరస్థులు, ల్యాండ్ గ్రాబర్స్ చట్టం1986 నేరం క్రింద కేసులు పెట్టి ఆరెస్టు చేసి జైలుకు పంపించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బుధవారం దేవరాపల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న మాట్లాడుతూ నక్కపల్లి మండలం రాజయ్యపేటలో బల్క్ డ్రంగ్ పార్క్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న ఉద్య మానికి మద్దతు ఇచ్చినందుకు ఆగస్టు 6 నుంచి అక్టోబర్ 12 వరకు మూడు నెలల కాలములో ఏడు సార్లు అప్పలరాజు అరెస్టు అయ్యారని అన్నారు. అప్పలరాజు పై అనేక ఆరోపణలు మోపి అతడిని అన్ని విధాల ఇబ్బందులు పెట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న కుట్రలను వెంటనే ఆపాలన్నారు. ఈ కేసులు అన్ని సిపిఎం నాయుడుపై పెట్టడం అంటే ప్రజాస్వామ్యన్ని అపహాస్యం చేసి రాజ్యంగాన్ని హేలనచేయమేనని పేర్కొన్నారు. రాజయ్యపేటలో బల్క్ డ్రంగ్ పార్క్ పరిశ్రమకు వ్యతిరేకంగా ఐదు నెలలు నుండి మత్స్యకారులు అందోళన చేస్తున్నారని దీనికి మద్దతు ఇచ్చినందుకు అప్పలరాజుపై ఇంతటి ఘూతాకానికి ప్రభుత్వం, పోలీసులు పూనుకున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అప్పలరాజుపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తి వేయాలని, బేషరతుగా విడుదల చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ దేముడు, సిహెచ్ రాంబాబు, పి. దేముడు, కె. శ్రీను, కె. సుధాకర్, ఆసిబోయిన నాయుడు, సిహెచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి రక్షణకై జన్మించిన యేసు క్రీస్తు

## - క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు



**దేవరాపల్లి, డిసెంబర్ 24, మేజర్ న్యూస్:** ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ సంతోషంతో జరుపుకునే పండుగ క్రిస్మస్. రక్షకుడైన యేసుక్రీస్తు సర్వ మానవాళిని రక్షించడానికి భూమిపై అరుదెంచిన శుభదినం.. క్రిస్మస్ వేడుక. నేడు అన్నిచోట్ల కోట్లాదిమంది కులమతాలకతీతంగా క్రిస్మస్ ను ఒక పండుగగా ఆచరిస్తున్నారు. క్రిస్మస్ సమయంలో ప్రతి చర్చిలోనూ క్రైస్తవులు బైబిల్ వాక్యాలను తప్పక చదువుతారు. ఏసుక్రీస్తు పాటలు పాడి ప్రత్యేకంగా ప్రార్థనలు చేసి ఆయన దీవెనలను పొందుతారు. ఏసుప్రభు మరణించి పునరుద్దానుడైన 50 సంవత్సరాల లోపే సువార్తలు, నూతన నిబంధనలోని చాలా పత్రికలు రాయబడ్డాయి. ప్రపంచంలో దైవ గ్రంథం అని పిలవబడుతున్న ఏ గ్రంథం ఇంత తక్కువ వ్యవధిలో రాయబడలేదు. క్రీస్తు ప్రభువు జీవితంలో జరిగిన ప్రతి సంఘటన అతి తక్కువ సమయంలోనే రాయబడింది గనుక వాస్తవికతకు నిలువెత్తు నిదర్శనంగా బైబిల్ నిలిచింది. గతి తప్పిన మనిషి జీవితాన్ని తన ప్రేమ ద్వారా ఉద్ధరించాలని దేవుడు సంకల్పించాడు. క్రిస్మస్ తెచ్చిన ఆనందం, క్రీస్తులోని ఆనందం వర?నాతీతం. ఓపికతో శ్రమ పడితే కచ్చితంగా గమ్యాన్ని చేరుకుంటామని నిరూపించారు. ఆకాశంలో కనువిందు చేసిన నక్షత్రం వారిని స ృష్టికర్త అయిన దేవుని దగ్గరకు నడిపించింది. ఆ సందఠరేలో వారు అత్యానందభరితలయ్యారు అని మత్తయి తన సువార్తలో రాశారు. దైవ జ్ఞానపు తీరు అవగతమైన సమయాన మనిషికి కలిగే ఆనందం వర?నాతీతం. లోకంలో ఎన్నో ఆకర్షణలు, ఆనందాలు కానీ.. క్రిస్మస్ అందించిన ఆనందం శాశ్వతమైనది. మొదలేకాని ముగింపు లేనిది.

### - నేడు క్రిస్మస్ సంబరాలు

విద్యుత్ కాంతులతో ముస్తాబైన చర్చిలు.. ఆనందానికి ప్రతిరూపం, శాంతికి నిదర్శనమైన క్రిస్మస్ పండుగ వేళ దేవరాపల్లి మండలంలో పండుగ శోభను సంతరించుకుంది. డిసెంబర్ 25 ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో వేడుకలకు సిద్ధమయ్యారు. మండలంలోని సీయోను ప్రార్థన మందిరం (కాశీపురం), కల్వరి రాక్ చర్చి (దేవరాపల్లి) మండలంలోని వివిధ చర్చిల్లో రంగురంగుల విద్యుత్ దీపా లతో సర్వాంగ సుందరంగా అలంకరించబడ్డాయి. చర్చి ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలు, గొర్రెల కాపరుల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గురువారం అర్ధరాత్రి నుంచి చర్చిల్లో ప్రత్యేక దివ్యబలి పూజలు, కీర్తనల కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాలలో చర్చిల వద్ద భక్తుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతి, ప్రేమల సందేశాన్ని పంచే ఈ క్రిస్మస్ పండుగ అనకాపల్లి జిల్లా ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుకున్నారు.

# వైసీపీకి షాక్ జనసేనలో చేరిక



**మునపాక, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలం లో గంటవాని పాలెం గ్రామంలో వైసీపీ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు సుమారు 50 మంది స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం సమక్షంలో మాజీ సర్పంచ్ ఆరిగా శ్రీను ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరారు. గ్రామ వైస్ ప్రెసిడెంట్ సేనాపతి వెంకీ నాయుడు, మాజీ పాల సంఘం అధ్యక్షులు గొంతున చినబ్బాయి, పంచాయతీ వార్డ్ మెంబర్ పొందిన సంతోష్, కార్యకర్తలు చేరారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే సుందరపు మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధికి పార్టీలకతీతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, కూన అప్పలరాజు, ఆడారి ట్రాక్టర్ గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందఠరేగా కేక్ కట్ చేసిన జనసేన నాయకుడు తోట నగేష్



**పాయకరావుపేట, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్, జనసేన సీనియర్ నాయకుడు తోట నగేష్ క్రిస్మస్ సందఠరేగా ఇంటి వద్ద కేక్ కట్ చేశారు. ఈ సందఠరేగా క్రైస్తవ సోదర సోదరీమణులకు తోట నగేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల రమణ,కర్రి శ్రీను,ఇంజరపు సూరిబాబు,ఇంజరపు నరసింహమూర్తి,కువల కుమార్,ముక్కుడుపల్లి నాగరాజు,వెలగా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు కేసులు, పీడీఎఫ్ చర్యలను ఖండిస్తూ సీపీఎం పార్టీ నిరసన



**నక్కపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ తప్పుడు కేసులు నమోదు చేసి, పీడీఎఫ్ (ప్రివెన్టివ్ డిటెన్షన్ ఫోర్స్/పీడీ యాక్ట్) వంటి అణచివేత చర్యలను అమలు చేయడాన్నిభారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా ఖండిస్తుంధీ. బుధవారం రాజయ్యపేట లో రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేసి, నిరసన వ్యక్తం చేసారు. ఈ సందఠరేగా మండల కమిటీ సభ్యులు మైలపల్లి మహేష్ బాబు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలనే ప్రభుత్వ ప్రయత్నం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. తప్పుడు కేసులు ఎత్తివేయాలని, పీడీఎఫ్ వంటి నిర్బంధ చట్టాల దుర్వినియోగాన్ని వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు ఇలాంటి అణచివేత చర్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోడా కాశీరావు,గోశాల సోమేశ్వరరావు,బొంది నూకరాజు,కళ్ళ దేముడు,మైలపల్లి అప్పలరాజు,మైలపల్లి జాను, ఎం.కాశి, ఎం.నరేష్,బి శ్రీను తధితరులు పోల్గొన్నారు.

# స్మశాన వాటికలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



**దేవరాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగయ్యపేట పంచాయితీ శివారు సీతంపేట గ్రామంలో స్మశానవాటిక ప్రహరి గోడ నిర్మాణానికి స్థానిక ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం బుధవారం శంఖుస్థాపన చేశారు. స్థానిక సీతంపేట ప్రహరిగోడ నిర్మాణానికి మండల పరిషత్ నిధులు రూ. 4 లక్షలు కేటాయించారు. ఈ నిధులతో ప్రహరి గోడ నిర్మాణానికి స్థానిక ఎంపీటీసీ వంటాకు పైడితల్లమ్మతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపీపీ బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎంపీటీసీ పైడితలమ్మకు గ్రామస్తులు క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ వంటాకు పైడితల్లమ్మ, ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, స్థానిక నాయుకులు వంటాకు శ్రీను, జాగరపు లక్ష్మయ్య, కర్రి వెంకన్న, నొడగల వెంకటరావు, వాకాడ రామక ృష?, సంగపల్లి గంగరాజు, ఆదపురెడ్డి రమణ, పుల్లి వినోద్, కర్రి రాము తదితర గ్రామ పెద్దలు, నాయుకులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేఖర్ పాల్గొన్నారు.

# గుడివాడ పంచాయతీ విభజన తీర్మానం ఇవ్వలేము

## : పాలకవర్గం స్పషి'కరణ



**రావికమతం , డిసెంబర్ 24, మేజర్‌న్యూస్ :** మండలంలో గుడివాడ పంచాయతీ నుంచి పిల్లవానిపాలెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటుకు అవసరమైన తీర్మానాన్ని ప్రస్తుతం ఇవ్వలేమని పాలకవర్గం తెలిపారు. బుధవారం ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు విలేకరులతో మాట్లాడుతూ తమ పంచాయతీనుంచి మట్టవానిపాలెం, పిల్లవానిపాలెం శివారు గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటుకు తీర్మానం చేయాలని ఆయా గ్రామస్తులు కోరేరన్నారు. అయితే పిల్లవానిపాలెం గ్రామానికి ఏకఅభిప్రాయం కుదరలేదన్నారు. ఒక వర్గం ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని, మరొక వర్గం గుడివాడతోనే కలిసి ఉండాలని ఘర్షణలకు పాల్పడుతున్నారు. తాజాగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇదే విషయమై రెండు వర్గాలు భౌతిక దాడులుకు కూడా పాల్పడ్డారని తెలిపారు. శాంతి భద్రతలు ద ృష్ట్యా ప్రస్తుతానికి ఒక పంచాయతీకి సంబంధించి విభజించేందుకు పాలకవర్గం తీర్మానం ఇవ్వదలుచుకోలేదన్నారు పరిస్థితులు చక్కబడి గ్రామస్తులు ఏక అభిప్రాయానికి వస్తే తీర్మానం ఇస్తామని తెలిపారు.

# నూకల అమ్మవారిని దర్శించుకున్న అవనిగడ్డ జనసేన పార్టీ ఇంచార్జ్ అభిరామ్

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి దర్శనార్థమై విచ్చేసిన అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ కుమారుడు అవనిగడ్డ జనసేన పార్టీ ఇంచార్జ్ బుద్ధ వెంకట్ రామ్ . ఈ కార్యక్రమంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి పాల్గొని వారిని సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నూకంబిక అమ్మవారి దేవస్థానం కమిటీ వెంకట్ రామ్ ని పూర?కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి, సత్కరించి, పట్టు వస్త్రాలు,అమ్మవారి జ్ఞాపకను మరియు తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ఆలయ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను , డైరెక్టర్లు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అనకాపల్లి మణిహారం బొజ్జన్నకొండ

**– బుద్ధుని శాంతి మార్గమే ప్రపంచ శాంతికి మార్గదర్శకం**

**– బుద్ధ భగవానునికి ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించిన విదేశీ బౌద్ధ బిక్షువులు**



**అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లికే మణిహారం "బొజ్జన్నకొండ' అని, కొండపై గుహలోని బుద్ధ భగవానునికి ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించి బొజ్జన్నకొండ బౌద్ధ శిల్ప కళా నైపుణ్యమునకు నిదర్శనము అని మయన్మార్ ( బర్మా ) డా. వెనరబుల్ ఆయిపాల భాన్తేజీ వారి బృంద పూజ్య బౌద్ధ బిక్షువులు అన్నారు. మండలంలోని శంకరం గ్రామంలో గల బొజ్జన్నకొండను బుధవారం విదేశీ బౌద్ధ బిక్షువులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ & కల్చరల్ అసోసియేషన్, వ్యవస్థాపక అధ్యక్షులు నేతృత్వములో అనకాపల్లి మణిహారం, శంకరములో గల ప్రముఖ బౌద్ధ పర్యాటక క్షేత్రం బొజ్జన్నకొండను బర్మా కు చెందిన మయన్మార్ విదేశీ పూజ్య విదేశీ బౌద్ధ బిక్షువులు 13 మంది సందర్శించి, బొజ్జన్న కొండ పరిసర బౌద్ధ శిల్ప కళా సంపదలను వీక్షించి అనంతరం కొండపై గల రాతి గుహలో బౌద్ధ స్తూపం వద్ద భగవాన్ బుద్ధునికి ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందరరేగా మయన్మార్ ( బర్మా ) పూజ్య బౌద్ధబిక్షువు డా.వెనరబుల్ ఆయిపాల భాన్తేజీ వారి బృంద బౌద్ధ బిక్షువులతో కలసి మాట్లాడుతూ క్రీస్తు పూర్వం 3వ శతాబ్దంలో ఆనాటి బౌద్ధ బిక్షువులు ఒకే కొండపై ఆనాటి బౌద్ధ శిల్ప కళా నైపుణ్యంలతో నిర్మించిన అతి ప్రాచీన కాలం నాటి బౌద్ధ క్షేత్రం ఈ బొజ్జన్నకొండ అని అన్నారు. ఆనాటి నుండి కూడా చెక్కు చెదరక నిలిచిన ప్రపంచ చారిత్రక ఆధ్యాత్మిక బౌద్ధ క్షేత్రం బొజ్జన్నకొండ అని , ఇంతటి విశిష్ట చరిత్రగల బౌద్ధక్షేత్రం అనకాపల్లి ప్రాంతములో ఉండటంతో అనకాపల్లి చరిత్ర ప్రపంచ బౌద్ధ పర్యాటక పటం లో శాశ్వతంగా నిలిచి పోగలదని, ఇచ్చట గల బౌద్ధ శిల్ప కళా సంపదను అందరూ కాపాడుకోవాలని, భగవాన్ బుద్ధుని శాంతి, అహింసా, ధర్మం, సత్య మార్గాలను అనుసరించి ప్రపంచ శాంతికి దోహదపదాలని, బుద్ధుని శాంతి మార్గమే ప్రపంచ శాంతి కి మార్గదర్శకమని అందరూ బుద్ధుని జీవిత చరిత్రను తెలుసుకొని భగవాన్ బుద్ధుని బోధనలు సమాజానికి అందించాలని అన్నారు. సిద్దార్ధ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం మాట్లాడుతూ బొజ్జన్న కొండకు నిత్యం సందర్శకులతో బాటు దేశ, విదేశీ బౌద్ధ బిక్షువులు, దేశ, విదేశీ పర్యాటక సందర్శకులు విచ్చేసి గౌతమ బుద్దునికి దర్శించి, ప్రార్ధనలు చేసి తరించి పోతున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో సుమారు 15.5 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు వెచ్చించి ఎంతో ప్రతిష్టాత్మకంగా లైటింగ్, లేజర్ స్క్రీన్ థియేటర్, ఫుడ్ కోర్ట్, సౌండ్ సిస్టం, వంటి అధునాతన సదుపాయాలతో అభివృద్ధి చేయడం జరిగిందని, అలాగే ఈ అభివృద్ధికి బాటలు వేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, పురావస్తు శాఖ అధికారులకు, రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ప్రతినిధి బోర వేణుగోపాల్ గౌతమ్, సమాఖ్య సభ్యుడు బోర సిద్దార్ధ గౌతమ్, అనకాపల్లి బుద్దిస్ట్ సొసైటీ ప్రతినిధులు నేల పూడి బాలరాజు, గుడాల అచ్యుత రామారావు, పూడి దయాల్ రాజు, సాపల నూకరాజు, బోర గగన్ గౌతమ్, బొజ్జన్నకొండ సందర్శకులు పాల్గొన్నారు.

# భూ సమస్యపై ఎస్సీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం



**దేవరాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని ముషిడిపల్లి రెవిన్యూ కె.ఎం పాలెం గ్రామానికి చెందిన దళిత బాధితుడు కణితి అర్జునరావు భూ సమస్యపై జిల్లా ఎమ్మార్పీఎస్, దళిత సంఘం ప్రతినిధులు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శ్యామల్ జవహర్ కు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సానుకూలంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ స్పందించి విచారణ జరిపి జిల్లా అధికారులుతో మాట్లాడుతానని సంఘం ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఆనంతరం ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శ్యామల్ జవహర్ కు మర్యాద పూర్వకంగా శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూమి సమస్య బాధితులు కణితి అర్జునరావు కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొల్లి చిన అప్పారావు, చోడవరం నియోజకవర్గం ఎం.ఎస్.పి ఇన్చార్జి మంజేటి రాజుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన జనసేన నాయకులు సూర్యచంద్ర



**నర్సీపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** నాతవరం మండలం, లింగంపేట పంచాయతీ శివారు బుచ్చింపేట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర సొంత నిధులతో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను ఇతర సామాగ్రి సమకూర్చారు. వీటిని బుధవారం ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పుస్తక సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందరరేగా సూర్యచంద్ర మాట్లాడుతూ సమాజం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే విద్యుత్తోనే సాధ్యపడుతుందని అన్నారు. దీనిలో భాగంగానే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు సామాగ్రి పంపిణీ చేయడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాలను విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు విద్య తో పాటు ఆరోగ్యం మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక దృష్టి సాధించమని అన్నారు. ఇప్పటికే ప్రతి పాఠశాలకు ఐదు లక్షల చొప్పున నిధులు మంజూరు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా సెక్రెటరీ పంచాద హరినాథ్, అల్లాడి సురేష్, నాతవరం మండల పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు శేఖర్, సీనియర్ నాయకులు వగ్రే నరసింహ, మాకిరెడ్డి వెంకటరమణ, జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా వేములపూడిలో అవగాహన ర్యాలీ




**నర్సీపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూరల్ పోలీసులు నర్సీపట్నం మండలం వేములపూడి జడ్పీహెచ్ స్కూల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, ఎస్సై రాజారావు ఆధ్వర్యంలో బుధవారం సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. 500 మంది విద్యార్థులతో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదకద్రవ్యాలు వాడడం వల్లజరిగే అనర్థాలను వీడియో రూపంలో ప్రదర్శించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.. ఈ సందరరేగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, ఉన్నత విలువలతో కూడిన విద్య అభ్యసించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు చెడు స్నేహాలకు విద్యార్థులు అలవాటు పడవద్దని జీవితం నాశనం చేసుకోవద్దని ఆమె విద్యార్థులకు వివరించారు. ఒకసారి కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు నాశనం అవుతుందని కుటుంబ సభ్యులు బంధువుల వద్ద అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తు చేశారు.

# అండగా ఉంటాం.. ఆదుకుంటాం!

**– రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్ మోహన్ రావు**

**– కరుణ సమాజంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**




**శ్రీకాకుళం, డిసెంబరు 24, మేజర్‌న్యూస్:** కష్టాల్లో ఉన్న వారికి రెడ్‌క్రాస్ సంస్థ అన్నివేళలా అండగా ఉంటుందని ఆ సంస్థ జిల్లా చైర్మన్ పి. జగన్ మోహన్ రావు భరోసా ఇచ్చారు. బుధవారం స్థానిక కరుణ సమాజంలో రెడ్‌క్రాస్, ఆర్ట్స్ స్వఛరేద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి పిల్లలకు, పెద్దలకు తినిపించారు. ఈ సందరరేగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ.. పొరుగువారిని ప్రేమించాలన్న క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని, శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా 36 మంది కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు రెడ్‌క్రాస్, ఆర్ట్స్ సంస్థల సహకారంతో నిత్యావసర వస్తువులైన కందిపప్పు, వంట నూనె, పంచదార, బియ్యంతో పాటు చీరలు, దుప్పట్లు, టవల్స్ అవసరమైన మందులను పంపిణీ చేశారు. బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సెక్రటరీ మల్లేశ్వర రావు, అప్‌హోల్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ తిమోతి, ఎం.సి. మెంబర్లు డాక్టర్ నిక్కు అప్పన్న, నూక సన్యాసిరావు, హరి సత్యనారాయణ, చిన్మయిరావ్, జి.రమణ, సత్యనారాయణ, చైతన్యకుమార్, కరుణ సమాజం సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా మార్ట్ పునః ప్రారంభం..



**నరసన్నపేట, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో వెలుగు మహిళా మార్ట్ ను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వం మహిళా సంఘాల అభివ ృద్ధి కోసం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందని దీనిలో భాగంగా మహిళ మార్టను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.మహిళా సంఘ సభ్యుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఈ మార్ట్ అభివ ృద్ధి పథంలో నడిచే విధంగా మహిళా సంఘాలన్నీ కృషి చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , నాబార్డ్ ,డిఆర్డిఏ పీడీ , కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల మహిళా సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ



**మెలియాపుట్టి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలను పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకురాలు కొరికాన భవాని తెలిపారు. క్రిస్మస్ కానుకలను జనసేన నాయకుల ద్వారా పంపిణీ చేశారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని పలు క్రిస్టియన్ మందిరాలకు కేకులు,వస్త్రాలు జనసేన నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెలియాపుట్టి మండల జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు,వసుంధర సర్పంచ్ సలాన అప్పలనాయుడు, ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, తిరునగరు ప్రసాద్, సవర రామ్మూర్తి, నల్లకాంతం చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## తీర ప్రాంత రక్షణకు పటిష్ట ప్రణాళిక

**– శ్రీకాకుళం నియోజకవర్గంలో ఎన్ఐఓటీ బృందం విస్తృత పర్యటన – తీర కోత నివారణకు బ్రేక్ వాల్, రక్షణ గోడ నిర్మాణాలు.. ఎమ్మెల్యే గోండు శంకర్ చొరవ**



**శ్రీకాకుళం, డిసెంబరు 24, మేజర్‌న్యూస్:** తీర ప్రాంత గ్రామాల్లో ఏళ్ల తరబడి నెలకొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే కాకుండా, సముద్ర కోత నుంచి గ్రామాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని సాంకేతిక చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్ పేర్కొన్నారు. బుధవారం శ్రీకాకుళం రూరల్, గార మండలాల్లోని సముద్రతీర ప్రాంతాల్లో చెన్నైకి చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ బ ృందం పర్యటించింది. ఎమ్మెల్యే స్వయంగా వారితో కలిసి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. మోగదలపాడుకు విముక్తి.. గార మండలం మోగదలపాడు గ్రామం దీర్ఘకాలంగా రెవెన్యూ మ్యాప్‌లో లేకపోవడం వల్ల అభివ ృద్ధికి దూరమైందని ఎమ్మెల్యే బ ృందానికి వివరించారు. ఈ గ్రామాన్ని సీఆర్‌జడ్ (కోస్టల్ రెగ్యులేటరీ జోన్) పరిధి నుంచి వేరు చేసి, రెవెన్యూ మ్యాప్‌లో నమోదు చేసేందుకు ఎన్ఐఓటీ బ ృందం సర్వే చేపట్టింది. హద్దుల నిర?యం కోసం రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. తీర కోతపై ప్రత్యేక ద ృష్టి బందరువానిపేట తీరంలో ప్రమాదాల నివారణకు బ్రేక్ వాల్ నిర్మాణం, కళింగపట్నం బీచ్‌లో రక్షణ గోడ ఏర్పాటుపై అధికారులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. వంశధార నది సముద్రంలో కలిసే చోట ఆక్రమణల వల్ల నది దిశ మారిందని, దీనివల్ల వాడపల్లి వంటి గ్రామాలు కోతకు గురవుతున్నాయని బ ృందం ద ృష్టికి తీసుకెళ్లారు. నదిని పాత ప్రవాహ దిశలోకి మళ్లించే ప్రణాళికలపై చర్చించారు. అలాగే పెద్ద గనగళ్ళ పేటలో జట్టి నిర్మాణం, నాగావళి నది సముద్రంలో కలిసే చోట కోతను అరికట్టేందుకు అవసరమైన రక్షణ చర్యలపై కేంద్ర బ ృందం నిశితంగా పరిశీలించింది. ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక చొరవను ఎన్ఐఓటీ బ ృందం ఈ సందర్భంగా అభినందించింది. నివేదికలను త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి అందజేసి, పనులు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చింది. తీర ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చూపిస్తున్న చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, తహసిల్దార్ చక్రవర్తి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఎన్ఐఓటీ ప్రతినిధులు, అటవీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఇతర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు

**– పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణపై డీఎల్ఎస్ఏ అవగాహన సదస్సు**




**శ్రీకాకుళం, డిసెంబరు 24, మేజర్‌న్యూస్:** నేటి పర్యావరణ పరిరక్షణే రేపటి తరాలకు భద్రతని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి కె. హరిబాబు పేర్కొన్నారు. పాన్ ఇండియా ఎన్విరాన్‌మెంటల్ లీగల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్‌లో పర్యావరణ, పారిశ్రామిక అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచనల మేరకు ఏర్పాటు చేసిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాల నిర్వహణలో చట్టపరమైన నిబంధనలు పాటించడం అత్యవసరమన్నారు. పర్యావరణ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులను కోరారు. అనంతరం ఈ పథకానికి సంబంధించిన గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. పరిశ్రమల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా వివరించారు. పర్యావరణాన్ని కలుషితం చేయడం వల్ల కలిగే చట్టపరమైన ఇబ్బందులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కరుణశ్రీ, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పలాస ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

**– పలాస జిల్లా సాధన కమిటి క్షేత్రస్థాయి ప్రచారం – నూతన సంవత్సరానికి మునుపే 'దువ్వాడ' ఆధ్వర్యంలో క్యాలెండర్ పంపిణీ – పలాస జిల్లా సాధన కమిటీ కి విశేష ఆదరణ**



**పలాస, డిసెంబరు 24, మేజర్‌న్యూస్:** పలాసను జిల్లా కేంద్రంగా ప్రకటించాలంటూ ప్రముఖ న్యాయవాది, సామాజిక వేత్త దువ్వాడ శ్రీధర్ (బాబా) నేత ృత్వంలో కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి క్షేత్రస్థాయిలో ఆదరణ లభిస్తోంది.పలాస మండలం కేదారిపురం, ఈదురాపల్లి,గోదావరి పురం,చినంచల, రాజగోపాలపురం,అల్లుకోల,బ్రాహ్మణతర్లా,లక్ష్మీపురం తదితర గ్రామాల్లో పలాసను జిల్లా కేంద్రంగా ప్రకటించాలంటూ..నూతన సంవత్సరం క్యాలెండర్,మిఠాయి పలాస జిల్లా సాధన కమిటీ బ ృందంచే బుధవారం ఇంటింటా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు పలాస జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించే వరకు తాము సంపూర? మద్దతు తెలుపుతామని,అందుకు ఎటువంటి పోరాట ఉద్యమానికైనా తాము సిద్ధంగా ఉన్నామంటూ సాధన కమిటీ బ ృందానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా చిరకాల స్వప్నం గా పలాస ను జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అందుకు ఈ కమిటీ సారథ్య వహిస్తున్న దువ్వాడ శ్రీధర్ బాబాతో కలిసి ప్రయాణం చేయడానికి అన్నివేళలా తాము అందుబాటులో ఉంటామని పలు గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు మహిళలు యువత వ్యవసాయ కూలీలు రైతులు విద్యార్థులు తగు రీతిలో హామీ ఇచ్చారు.2026 నాటికి మరింత స్థాయిలో ఉద్యమ పోరాటాన్ని తీసుకువెళ్లేందుకు దువ్వాడ శ్రీధర్ కార్యాచరణకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు లభించడం విశేషం.

## కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**– ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**మునగపాక, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలం లో మల్లవరం, గొల్లలపాలెం. గ్రామపంచాయతీ బిల్డింగులుబుధవారం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు దీని నిర్మాణానికి 32 లక్షలు నిధులు మంజూరు చేశానని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత. అభివ ృద్ధిలో పరుగులు పెడుతుందని నిదర్శనం. ఈ గ్రామపంచాయతీ బిల్డింగుల వలన. సిసి రోడ్లు. డ్రైన్లు. పశువుల షెడ్లు. గుంతల రోడ్డు పూర్తి చేయడం.. ఎన్నో మహోన్నతమైన. కార్యక్రమాలతో పాటు అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు. అనేక కార్యక్రమాలు చేపడుతున్న ద్వారా. ప్రజలు పల్లెల్లో ఎంత ఆనందంగా ఉన్నారు అన్నది మీ చిరునవ్వుల నిదర్శనం అని అన్నారు. మల్లవరం సర్పంచ్ ఇందల హేమలత సింహాచలం నాయుడు, ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ పాలిపిని సత్యనారాయణ , గొల్లలపాలెం సర్పంచ్. మొల్లి వెంకీ నాయుడు వెంకట్ లక్ష్మి, కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు,టెక్కలి పరశురామ్, కొయిలాడ దశావతారం, ఏవి సత్యనారాయణ, కాళ్ళ చంద్రమోహన్, మొల్లేటి ఆనంద్, కాండ్రేగుల గాంధీ, ఆడారి గణేష్, మరియు ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

## రాష్ట్ర స్థాయిక్రీడా పోటీల్లో కడుము విద్యార్థిని ఐదవ స్థానం కైవశం



**కొత్తూరు, డిశంబర్ 24, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎనిమిది తరగతి చదువుతున్న బీర పల్లవి అరుదైన ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఐదవ స్థానం లో నిలిచిందనిపాఠశాల ప్రధానోపాధ్యా యులు గొర్లె తిరుమలరావు తెలియ జేశారు. పెద్దాపురం జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్థాయి పరుగు పందెం లో ఆమె ఐదవ స్థానం లో నిలిచి జిల్లాలో తమ పాఠశాలకు గర్వకారణం నిలిచిందని హెచ్ యం తిరుమలరావు ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాల మేరకు రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ నేత ృత్వం లో రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో పల్లవి పాల్గొని ఈ ఘనత సాధించింది. పదహారు సంవత్సరాల బాలికల విభాగంలో రెండు కిలోమీటర్లు పరుగు పందెం పోటీలకు అర్హత సాధించి విజేతగా నిలిచిందని ఆయన తెలిపారు. తోలుత శ్రీకాకుళం జిల్లా కేంద్రం లో కోడి రాంమూర్తి స్టేడియం లో ఈ నెల ఇరవై ఒకటవ తేదిన పల్లవి పాల్గొని రెండో స్థానం లో నిలిచిందని, నేడు రాష్ట్ర స్థాయిలో గెలుపొందటం మిక్కిలి హర్షనీయమని హెచ్ యం తిరుమల రావు అన్నారు. వ్యామ ఉపాధ్యాయులు ఎన్ని రామకృష, ను హెచ్ యం అభినందించారు పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.

## కొత్తూరు తహసీల్దార్ శ్యామ్ కుమార్ కు కలెక్టేట్‌కు బదిలీ

**- ముగ్గురుకు తహసీల్దార్లకు డెప్యూటేషన్ పర్వం**

**- వారం రోజుల్లో రెండోసారీ బదిలీ**

**కొత్తూరు, డిశంబర్ 24, మేజర్‌న్యూస్:** జిల్లాలో ముగ్గురు తహసీల్దార్లకు డెప్యూటేషన్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొత్తూరు తహసీల్దార్ గా వారం రోజులు క్రిందట బదిలీ పై వచ్చిన శ్యామ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయం కు డెప్యూటేషన్ పై బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులు కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం కు అందాయి. లావేరు తహసీల్దార్ వై జోగారావు డెప్యూటేషన్ పై హిరమండలం తహసీల్దార్ గా పనిచేస్తున్నారు. జోగారావు డెప్యూటేషన్ రద్దు చేసి కొత్తూరు తహసీల్దార్ గా డెప్యూటేషన్ పై బదిలీ చేశారు. జలుమూరు రీ సర్వే డెప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తున్న కొప్పర బాలక ృష? ను డెప్యూటేషన్ పై హిరమండలం తహసీల్దార్ గా నియమించారు. వారం రోజుల్లో కొత్తూరు తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన శ్యామ్ కుమార్ కు మళ్ళీ బదిలీ అనివార్యమైంది. తెలుగుదేశం వర్గపోరు తో ముగ్గురు తహసీల్దార్లు డెప్యూటేషన్ బారిన పడినట్లు తెలిసింది. వివాదాల్లో చిక్కుకొన్న జలుమూరు రీ స్సర్వే డెప్యూటీ తహసీల్దార్ బాలకృష కు హిరమండలం తహసీల్దార్ గా నియమించేందుకు డెప్యూటేషన్లు అనివార్య మైనట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. మరో కొద్ది రోజుల్లో పదవీ విరమణ అయ్యే జోగారావు కొత్తూరు తహసీల్దార్ గా చేరే అవకాశాలు లేవని విశ్వాసనీయ వర్గాల సమాచారం.

## జిల్లా పోలీసు సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ



**అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని, జిల్లా పోలీసు కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బంది ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి జిల్లా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగం, కరుణకు ప్రతీక అని పేర్కొన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, అపారమైన సహనం, క్షమాగుణం వంటి విలువలను క్రీస్తు మానవాళికి అందించారని, వాటిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కుటుంబాలన్నీ ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఆర్.ఐ మన్మధరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ దేవరాజు, కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి, డిసెంబరు 24 , మేజర్ న్యూస్: పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇటీవల పార్టీ అధిష్టానం పార్వతీపురం మన్యం జిల్లా, అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలిగా శ్రీమతి మోజూరు తేజోవతి గారిని నియమించిన నేపథ్యంలో, బుధవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆమె మంత్రి వర్యులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుఛరే అందించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివ ృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలందరిదని తెలిపారు. ఈ దిశగా అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

## గంగాల తల్లి ఆలయమునకు విరాళం



**మునగపాక, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలో పాటి పెల్లి, మంగళవరపు పేట గ్రామాల సరిహద్దుల్లో నిర్మిస్తున్న శ్రీ గంగాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ నిర్మాణానికి బుధవారం ఎల్లపు నాగభూషణం జ్ఞాపకార్థం వారి భార్య మహాలక్ష్మి కుమారులు ఎల్లపు నాగేంద్ర, ఎల్లపు మహేష్‌రూ25,000/, మరియు తోటాడ గ్రామ కాపురస్తులు కీర్తిశేషులు మల్ల జోగు నాయుడు వారి కుమారులు రూ5116/ మరియు కోయలాడ మాణిక్యమ్మ,ఎల్లపు నాగరాజు జ్ఞాపకార్థం ఎల్లపు రమణమ్మ రూ5016/ అందజేశారని ఆలయ ప్రతినిధులు ఎల్లపు సంజీవరావు, ఎల్లపు రెడ్డి, తదితరులు తెలిపారు.

## ఇంటి పన్ను వసూలు వెనకబడ్డ పంచాయతీలు



**రావికమతం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఇంటి పన్నులు వసూలులో వెనుకబడ్డ పంచాయతీ కార్యదర్శులకు మెమో జారీ చేయనున్నామని ఎండిఓ మహేష్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల వారం రోజుల ప్రగతి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు నిరీ?త సమయంలో పూర్తి చేయాలని కోరారు. పంచాయితీ లపై నిర్వహించిన సమీక్షలో వివిధ పంచాయతీలు ఇంటి పన్నులు వసూలు లో వెనుక పడ్డాయని గుర్తించారు. వచ్చే వారం నాటికి పన్నులు వసూలులో ప్రగతి లేనియెడల మెమొ లు జారీ చేస్తామన్నారు.

## వినియోగదారుల హక్కుల పై అవగాహన



**మెలియాపుట్టి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** వినియోగ దారుల హక్కులు, బాధ్యతలపై అవగాహనా కలిగి ఉండాలని ఎంఈఓ .ఎం .పద్మనాభరావు అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని నడసంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఔషధాలు కొనుగోలు చేసిన సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వినియోగదారులు ఆన్లైన్లో గాని, ఆఫ్లైన్లో గాని వస్తువులు ఎక్స్పైరీ డేట్ చూసి కొనుగోలు చేయాలన్నారు. వినియోగదారులుకు అన్యాయం జరిగితే భయపడకుండా వినియోగదారుల హెల్ప్ లైన్ నెంబర్ 1915కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి ,ఉపాధ్యాయులు క్రాంతి కుమార్ ,సోయి నాగేశ్వర్, శిశిర జెన్న , వినోదిని దేవి, ధర్మారావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థినికి అభినందనలు

**పలాస, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినికి అభినందనలు వెల్లువెత్తాయి. శ్రీ సత్య సాయి బాబా శతవర్ష జయంతి వేడుకలు సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆంధ్రప్రదేశ్ వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సిద్ధిక కు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు రఘు పాత్రుని లక్ష్మణరావు చేతుల మీదుగా మెమొంటో మరియు సర్టిఫికెట్ ను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు,ప్రిన్సిపల్ ప్రీతి చౌదరి తదితరులు ఉన్నారు.



# పరిమితికి మించి ఎరువులు వాడరాదు

**– టెక్కలి సహాయ వ్యవసాయ సంచాలకులు కే. జగన్ మోహన్ రావు**



**కోటబొమ్మాళి, డిసెంబరు 24, మేజర్‌న్యూస్:** రైతులు ఎరువులను పరిమిత మించి వాడు రాదని టెక్కలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే. జగన్ మోహన్ రావు అన్నారు. ఆయన మండల వ్యవసాయ అధికారి గోవిందరావు తో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలం వాండ్రాడ గ్రామంలో నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో సాగు చేస్తున్న పంటలు మొక్కజొన్న, వేరుశనగ, పప్పు దినుసులు, కూరగాయల పంటలపై సాగు యాజమాన్య పద్ధతులు మీద అవగాహన కల్పించారు. రైతులకు యూరియా ఏ పంటకు ఎంత మోతాదులో వెయ్యాలో తెలిపారు. అలాగే యూరియాను సిఫార్సు చేసిన మోతాదు మాత్రమే వేయాలని సూచించడం జరిగినది, అధిక మోతాదు యూరియా వాడడం వలన చీడపీడల ఉధృతి పెరిగి దిగుబడులు తగ్గుతాయని మరియు పంటపై పెట్టుబడులు పెరిగి, చీడపీడల నివారణకు పురుగు మందుల వాడకం ద్వారా నేల నీరు వాతావరణము కాలుష్యమై మరియు పురుగుమందు అవశేషాలు మనం తినే ఆహారంలో నిక్షిప్తమై మనుషులకు అనారోగ్యం కలుగుతుందని అన్నారు. అలాగే మొక్కజొన్న వేసిన రైతు పొలాలను పరిశీలించి, మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు గుర్తించి, వాటి నివారణకు ఇమామిక్టన్ బెంజియేట్ 100 గ్రాములు మరియు వేప నూనె ఒక లీటరు ఈ రెండూ కలిపి ఒక ఎకరమునకు పిచికారి చేయవలసిందిగా సిఫార్సు చేశారు. యూరియా మొక్కజొన్న పంటలో అధికంగా వాడినట్లయితే కత్తెర పురుగు ఉధృతి పెరిగి పంట నష్టపోవడం జరుగుతుందని చెప్పడం జరిగినది, మొక్కజొన్న పంటకు ఒక ఎకరము నకు యూరియా ఐదు బస్తాలు వేయాలి, మొదటి బస్తా విత్తనం వేసేటప్పుడు ఆఖరి దిక్కులో వేయాలి, రెండవ బస్తా విత్తనం వేసిన 25 రోజులకు వేయాలి, మూడవ బస్తా విత్తనం వేసిన 50 రోజులకు వేయాలి, నాలుగవ బస్తా విత్తనము వేసిన 65 రోజులకు వేయాలి, ఐదవ బస్తా విత్తనం వేసిన 80రోజులకు వేయాలి, ఇంతకుమించి యూరియాను వేయకూడదు దీనివలన పంటకు నష్టం జరుగుతుంది యూరియాను ఐదుసార్లు 20 –25 రోజులు వ్యవధిలో ప్రతిసారి ఒక బస్తా ఒక ఎకరం నకు వెయ్యాలి అదేవిధంగా పొటాషి ఎరువును ఒక ఎకరంకు 50 కిలోలు రెండు భాగాలుగా చేసి వేయాలి మొదటి భాగము 25 కిలోలు విత్తనం వేసేటప్పుడు వేయాలి రెండవ భాగము 25 కిలోలు విత్తనము వేసిన 65 రోజులకు యూరియాతో కలిపి వేయాలి, అదేవిధంగా డి ఏ పి ఎరువును ఒక ఎకరంనకు 50 కిలోలు విత్తనం వేసేటప్పుడు ఆఖరి దుక్కులో యూరియా, పొటాషియంతో కలిపి వేయాలి. యూరియా అన్నిచోట్ల ప్రైవేట్ డీలర్స్ వద్ద, రైతు సేవ కేంద్రం వద్ద, పిఎసిఎస్ కేంద్రాలలో అందుబాటులో ఉన్నదనీ, యూరియా కొరత లేదు రైతులు ఈ విషయం గమనించాలని తెలిపారు. వేసిన పంటను బట్టి యూరియా వాడకము చేపట్టాలి, పంటకు సిఫార్సు చేసిన యూరియా మోతాదు మొక్కజొన్న పంటకు ఒక ఎకరంనకు యూరియా250 కిలోలు రాగి పంటకు ఒక ఎకరంకు యూరియా 50 కిలోలు వేరుశెనగ పంటకు ఒక ఎకరమునకు యూరియా 25 కిలోలు మాత్రమే వెయ్యాలని రైతులకు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.


# విద్యార్థులలో ఆత్మ విశ్వాసం నింపిన చాగంటి వచనాలు

**– బ్రహ్మ శ్రీ చాగంటి గారితో విద్యా ముఖాముఖి – వేల మంది విద్యార్థులతో సభా ప్రాంగణం – ప్రేరణాత్మక దివ్య వచనాలతో విద్యార్థులలో ఆత్మ విశ్వాసం నింపిన చాగంటి**



**రణస్థలం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** జీవన విలువలు, నైతికత, సంస్కారం, ధర్మబద్ధమైన ఆలోచనలతో కూడిన విద్య యే విద్యార్థి జీవితానికి నిజమైన పునాది అని నిరూపించేలా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలోని ఎన్. ఈ. ఆర్.స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్ ఈరోజు ఒక సాక్షిగా నిలిచింది. ఉత్తరాంధ్ర లో ఒక చరిత్రాత్మక విద్యా సంకల్పం నకు వేదిక గా నిలిచింది. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలనే ఉన్నత సంకల్పంతో ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా ముఖాముఖి కార్యక్రమం మునుపెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో 25 వేల మంది తో దిగ్విజయంగా, దేవ యజ్ఞం గా సాగింది. ఈ మహత్తర కార్యక్రమం లో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు విద్యార్థుల హృదయాలను తాకేలా, వారి జీవితాలకు దారి చూపేలా స్ఫూర్తిదాయకమైన ప్రవచనాలను అందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధర్మనిష్ఠను నాటేలా అమృత వాక్యాలను అందించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, విలువలతో కూడిన విద్యను అందించాలనే సంకల్పంతో ఇంత గొప్ప కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు గారిని చాగంటి కోటేశ్వరరావు గారు ప్రత్యేకంగా అభినందించారు. ఇటు వంటి నాయకులు సమాజానికి మార్గ నిర్దేశకులుగా నిలవడం శుభ పరిణామం అన్నారు. ఎచ్చెర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు గారు మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎదుర్కొనే సందిగ్ధాలను ధర్మబద్ధంగా పరిష్కరించుకోవాలని బోధిస్తూ.. మనల్ని మేల్కొలిపి, మన ఆలోచనలకు దిశనిచ్చే అసాధారణ శక్తిగా నిలిచిన బ్రాహ్మ శ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి లాంటి మహనీయులు మన ముందు ఉండడం మనందరి అదృష్టం అన్నారు. ఎన్.ఈ. ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ నడుకుదిటి తేజ గారి సారథ్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల సమన్వయంతో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ఈ కార్యక్రమం లో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు , శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ పాల్గొన్నారు.

# 2కె రన్ జెర్సీలు ఆవిష్కరణ



**అచ్చుతాపురం, డీసంబర్ 24, మేజర్‌న్యూస్:** సిఐటియు అఖిలభారత మహాసభలు సందర్భంగా ఈనెల 27 అనగా శనివారం ఉదయం 6 గంటలకు జరుగుతున్న 2 కె రన్ లో యువతీ యువకులు, కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని జెర్సీలు విడుదల చేయడం జరిగింది. రన్ లో పాల్గొన్న వారికి టీ షర్టు, స్నాక్స్ తో పాటు ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాల్లో వచ్చిన వారికి నగదు బహుమతి అందజేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఇసాన్ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ ధర్మీరెడ్డి వెంకట్ సీఐటీయు మండల కన్వీనర్ కే సోమునాయుడు నిర్వాహకులు ఆర్. అరుణ్,జె అప్పలరాజు, కడారి ఉమాశంకర్, ఎం రమణ కె వంశి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో పీఎం సూర్య ఘర్ యోజన పథకం

**: ఇఇ ఎస్ రామకృష్ణ**



**పరవాడ, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకాన్ని గృహ వినియోగదారులు వినియోగించుకుని విద్యుత్ బిల్లులను తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రభుత్వ రాయితీతో సోలార్ రూట్ టాప్ ను ఏర్పాటు చేసుకునేలా అందిస్తున్న ప్రధానమంత్రి సూర్య యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ సూచించారు. ఈ మేరకు బుధవారం వాడ చీపురుపల్లిలో జరిగిన సూర్య ఘర్ యోజన పథకం అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పథకం గృహ విద్యుత్ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని, ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని, ఇంటి పై కప్పు పై కనీసం 10 చ. మీ /100 చ. అ స్థలంలో 1కే డబ్ల్యూ పి సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చని,ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాలు లభిస్తాయని తెలిపారు. 1 కిలో వాట్ కి రూ. 30 వేలు,2 కిలోవాట్లకు రూ. 60 వేలు,3 కిలోవాట్లకు రూ. 78 వేలు ప్రభుత్వ రాయితీస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడంతో పాటు మిగులు విద్యుత్ ద్వారా కొంత ఆదాయం కూడా వినియోగదారుడికి లభిస్తుందని తెలిపారు. అలాగే ఎస్సీ ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వమే ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసే అవకాశం కూడా కల్పించిందని తెలిపారు. ఇప్పటికే కసింకోట డివిజన్ పరిధిలో 1250 మంది వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. మొదటి విడతగా కోటి మంది లక్ష్యంగా ఈ పథకం ముందుకు వెళుతుందని తెలిపారు. ఏపీ ఈపీడీసీఎల్ వెబ్సైట్ ద్వారా పీఎం సూర్యఘర్ పోర్టల్ లో ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. సోలార్ రూట్ టాప్ ఏర్పాటు కోసం మరియు విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 1912 టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ రాయితీతో అందిస్తున్న ఈ పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని గృహ విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శివలంక లక్ష్మి,మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు,మాజీ సర్పంచ్ చింతకాయల ముత్యాలు,మాజీ ఎంపీటీసీ కూండ్రపు శ్రీరామ్మూర్తి,ఏడిఈ కనకారావు,డిపిఈ కోటేశ్వరరావు,ఏఈలు శేష సాయి,పైల శ్రీనివాస్, సంస్థ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**మెలియాపుట్టి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం పరిధిలోని పెద్దలక్ష్మీపురం చెత్త సంపద కేంద్రాన్ని ఎంపీడీఓ పి. నరసింహ ప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. సంపద కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారీ చేసి రైతులకు అమ్మకాల జరపాలని సూచించారు. అనంతరం రికార్డ్స్ పరిశీలించారు. షెడ్ పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్రలు ఉన్నారు.

## దోసూరు జిల్లా పరిషత్ పాఠశాల భూమిను కాపాడండి అంటూ జనవాణి కార్యక్రమంలో

### – ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేత



**అచ్చుతాపురం, డీసంబర్ 24, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషిత్ స్కూలుకి సంబందించిన 2 ఎకరాల ఆట స్థలం ఆక్రమణకు గురికాకుండా రక్షణ చేపట్టుటకు వినత పత్రం ద్వారా ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ వినతి పత్రం ద్వారా జనం అనే కార్యక్రమంలో తెలియజేసుకుంటున్నాం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఈ స్కూల్ భూమిని కబ్జాకు గురి కాకుండా చూడాలని కోరుకుంటున్నాం అనకపల్లి జిల్లా. నాగేష్, అచ్యుతాహారం మండలం దోసూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ హైస్కూల్ కి సంబందించిన రెండు ఎకరాల ఆట స్థల భూము స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ భూము విద్యార్థుల అవసరాల కోసం, పాఠశాల గ్రామం అభివృద్ధి మరియు భవిష్యత్ నిర్మాణల కోసం కీలకమైనది. ఈ విషయంపై స్వయంగా విషయంపై దృష్టి సారించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలను జారీ చేసి, సర్వే నెం, 125 లో ఉన్న ఈ 2 ఎకరాల జిల్లా పరిషత్తు ఉన్నత స్కూల్ భూమి చుట్టూ రక్షణ గోడను నిర్మించి ఆట స్థలం అభివృద్ధికి సహకరించవలసినదిగా దోసూరు గ్రామపంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు

## ముస్తాబు కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టరు

### వ్యక్తిగత పరిశుభ్యత పాటించాలి - జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, డిశంబరు 24, మేజర్‌న్యూస్:** విద్యార్థులు పరిశుభ్రంగా తయారు అగుటవలన వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం జి.వి.ఎం.సి. బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తనిఖీచేసారు. పాఠశాలలో బోజనం నాణ్యత, ముస్తాబు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్దులకు అందించే ఆహారం నాణ్యతగా ఉండాలని, శుభ్రమైన మంచినీరు అందించాలని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లాలో ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం అమలు తీరును పరిశీలిస్తూ ఈ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా అమలుచేసి ఆదర్శంగా నిలువాలని, పాఠశాలకు శుభ్రంగా తయారై రావాలని, ప్రతిరోజు స్నానం చేయాలని, గోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, బోజనం నకు ముందు తప్పని సరిగా చేతులు కడగాలని విద్యార్థులకు తెలిపారు.

## ఆర్గనైజింగ్ సెక్రటరీగా అనపాన రాజశేఖర్ రెడ్డి

**మెలియాపుట్టి, డిసెంబర్ 24. మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పార్లమెంటరీ టిడిపి ప్రధాన కమిటీలో మెలియాపుట్టి గ్రామానికి చెందిన మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి కి ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి అధికారిక ప్రకటన విడుదల చేశారు. తనకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సిఫారసుతో తనకు ఈ పదవి లభించిందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే ఎంజీఆర్ కు ,పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## కైట్స్ డిగ్రీ కాలేజ్‌లో సెంట్రల్ యూనివర్సిటీ ప్రవేశాలపై అవగాహన కార్యక్రమం



**అచ్చుతాపురం, డీసంబర్ 24, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం కైట్స్ డిగ్రీ కాలేజ్‌లో సెంట్రల్ యూనివర్సిటీ పీజీ ప్రవేశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక కేంద్ర విశ్వ విద్యాలయం డీన్ ప్రొఫెసర్ డా. వెంకట రమణ పాల్గొని, కేంద్ర విశ్వ విద్యాలయాల పీజీ ప్రవేశాలకు నిర్వహించే కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (క్యూఈటీ%–%పీజీ) కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2026%–%27 విద్యాసంవత్సరానికి సంబంధించిన పీజీ ప్రవేశాలకు జనవరి 14 లోగా దరఖాస్తు చేసుకోవాలని, పరీక్ష మార్చి నెలలో నిర్వహించబడుతుందని, డిసెంబర్ 14 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహిస్తుందని తెలిపారు. ప్రస్తుతం 30 పీజీ కోర్సులతో పాటు మరో 5 కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కైట్స్ కాలేజ్ కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఆదారి అప్పలనాయుడు, డైరెక్టర్లు ఆదారి సన్యాసిరావు, విల్లూరి ప్రసాద్, సరిసా సన్యాసిరావు లతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

### – అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీలో అవగాహన సదస్సు



**అచ్చుతాపురం, డిసెంబరు 24 మేజర్‌న్యూస్:** మహిళల భద్రత, రక్షణే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు, అచ్యుతాపురం బ్రాండ్స్ కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు భారీ అవగాహన సదస్సు నిర్వహించబడింది. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఈ శ్రీనివాసులు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ ఎస్సై పి. రాములమ్మ పాల్గొని మహిళలకు వారి హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికా రులు మాట్లాడుతూ: అత్యవసర సమయాల్లో మహిళలకు రక్షణ కవచంలా పనిచేసే 'శక్తి' యాపు ప్రతి మహిళా ఉద్యోగి తమ మొబైల్లో డౌన్లోడ్ చేసుకోవాలని, దాని ద్వారా పోలీసుల సహాయం నిమిషాల్లో అందుతుందని, మీ భద్రతే మా బాధ్యతని వివరిం చారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఫోటోలు పంచుకోవద్దని సూచించారు. వేధింపులకు గురయ్యే మహిళల భద్రతకు టోల్ ఫ్రీ నెంబర్ 181వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే ఉచిత న్యాయ, వైద్య, కౌన్సెలింగ్ సేవలను ఎస్సై రాములమ్మ వివరించారు. భయం వీడి ఫిర్యాదు చేయండి: కార్యాలయంలో గానీ, బయట గానీ వేధింపులు ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతా మని హామీ ఇచ్చారు. అనంతరం కంపెనీలోని మహిళా ఉద్యోగుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ కంపెనీ ప్రతినిధులు, మరియు అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం




**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** జాతీయ వినియోగదారుల దినము డిశంబరు 24 తేదిన పురస్కరించుకుని బుధవారం జిల్లా పౌర సరఫరాల శాఖ వారి ఆధ్వర్యములో మహా విశాఖపట్నం పురపాలక ఉన్నత పాఠశాల మరియు కళాశాల, అనకాపల్లి యందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా వినియోగదారుల కమిషన్ విశాఖపట్నం, గౌరవ న్యాయమూర్తి జి. తనూజారాణి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వినియోగించే వస్తువల నాణ్యత మరియు సరైన తూకముతో కొనుగోలు చేయాలని, వినియోగదారుల హక్కులపై అవగాపాన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు ప్లాస్టిక్ సంచులు బదులుగా చేతి మరియు గుడ్డ సంచులు వినియోగించాలని తమ తల్లి తండ్రులకు తెలియజేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ చదువుల పై దృష్టి పెట్టి మంచి మార్కులతో ఉన్నత పదవులు పొందాలని కోరారు. పదవ తరగతి విదార్థులు అందరు బాగా చదువుకుని తమ ఉపాధ్యాయులు తమ కోసం పడుతున్న శ్రమను గమనించి, శ్రద్ధా భక్తులతో మెలగాలని బాగా పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణత శాతంలో జిల్లాను రాష్టంలో మొదటిస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. జిల్లా కన్స్యూమర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రొంగలి రాంబాబు మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో విరివిగా సమావేశాలు జరుపుతూ వినియోగ దారుల హక్కులపై అవగాహన కల్పిస్తున్నామని అందరు వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వక్తృత్వ మరియు వ్యాస రచనలో మొదటి రెండవ మరియు మూడవ స్థానములలో నిలిచిన పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ నగదు ప్రోత్సాహకము మరియు ప్రశంశాపత్రములు అందజేశారు. మరియు జిల్లాలో గల వినియోగదారుల హక్కుల సంఘాలు, పాత్రికేయులకు, అధ్యక్షులందరికి మేమొంటోలు అందజేసారు. ప్రాంగణంలో వివిధశాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో జిల్లా పౌర సరఫరాల అధికారి మూర్తి, జిల్లా విద్యాధికారి అప్పారావునాయుడు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు, పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పూడి ఆర్‌అండ్‌ఆర్ కోలనీ వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని వినతి



**అచ్చుతాపురం, డీసంబర్ 24, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలో గల ఆరు గ్రామాల ప్రజలు ఇబ్బందులను గుర్తించి పునరావాసం మొత్తం కేటాయించాలని మండలంలో పూడి ఆర్‌అండ్‌ఆర్ కోలనీ పేరుతో 6 గ్రామాలకు చెందిన సుమారు 8 వేలు జనభా కలిగిన ఒక గ్రామంగా ఏర్పడింది. పూడి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ క్రొత్త ప్రదేశం కావడంతో ఆర్టీసి బస్సులో ప్రయాణించే ప్రతీ ఒక్కరు వెదురువాడ లేదా గొర్లి ధర్మవరం కు టిక్కెట్టు ఇచ్చుచున్నారని,దానివలన సదరు గ్రామ ప్రజలు, స్కూల్ మరియు కాలేజీ విద్యార్థులు, వృద్ధులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుచున్నారని, యలమంచిలి–విశాఖపట్నం పోవు ప్రతీ ఆర్టీసి బస్సుకు పూడి ఆర్‌అండ్‌ఆర్ కోలనీ వద్ద రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేసి అ పేరు పై టికెట్స్ ఇవ్వాలని కోరుతూ స్థానిక యువ నాయకులు రాజాన సంజీవి గాజువాక ఆర్టీసీ డిపో సిబ్బందికి వినతిపత్రం అందించారు.

# జిమ్సర్‌లో ఆల్ట్రాసౌండ్ అనస్థీషియా పై వైద్యులకు శిక్షణ




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) అనస్థీషియాలజీ విభాగం ఆధ్వర్యంలో, వైద్యుల కోసం "అడ్వాన్స్‌డ్ ఆల్ట్రాసౌండ్ గైడెడ్ అనస్థీషియా (ఎయుజిఆర్ఎ) పై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రాంతీయ అనస్థీషియా మరియు నొప్పి నియంత్రణలో ఇటీవల వచ్చిన ఆధునిక పరిజ్ఞానంపై ప్రత్యేకంగా ద ృష్టి' సారించారు. అడ్వాన్స్‌డ్ ఆల్ట్రాసౌండ్ గైడెడ్ రీజినల్ అనస్థీషియా (యుజిఆర్ఎ) అనస్థీషియా విధానంలో ఒక ముఖ్యమైన పరిణామంగా నిలుస్తోంది. రియల్ -టైమ్ అల్ట్రాసౌండ్ ఇమేజింగ్ ద్వారా నర్వ్ బ్లాక్స్ కోసం సూది కదలికలను ఖచ్చితంగా మార్గనిర్ధేశం చేయడం సాధ్యమవుతుంది. దీనివల్ల నరాలు రక్తనాళాలు మరియు లోకల్ అనస్థీటిక్ వ్యాప్తిని స్పష్టంగా చూడగలుగుతారు. సంప్రదాయ పద్దతులతో పోలిస్తే ఈ విధానం రోగి భద్రతను పెంచడమే కాకుండా, శస్త్రచికిత్సలతో పాటు మెరుగైన ఫలితాలను అందిస్తుంది. శిక్షణలో భాగంగా నిరంతర క్యాథెటర్ సాంకేతికతలు క ృత్రిమ మేధస్సు(ఎఐ) ఆధారిత ఇమేజింగ్ కొత్త దీరికాల ప్రభావం కలిగిన లోకల్ అనస్థీటిక్ ఔషధాల వంటి తాజా అభివ ృద్ధులపై కూడా చర్చించారు. ఈ వర్క్‌షాప్‌ను జిమ్సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ప్రారంభించారు. కార్యక్రమంలో జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, అకాడమీ ఆఫ్ రీజినల్ అనస్థీషియా ఆఫ్ ఇండియా (ఎఓఆర్ఎ) అధ్యక్షుడు డాక్టర్ జావేద్‌ఖాన్, సలహాదారు డాక్టర్ టి.వి.ఎస్.గోపాల్ పాల్గొన్నారు. అలాగే ఎయిమ్స్ మంగళగిరి నుంచి వచ్చిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఘనశ్యామ్ బియాని, డాక్టర్ మణికిరణ తో పాటు పలువురు సీనియర్ అనస్థిషియాలజిస్టులు ఎయుజిఆర్ఎపై వైద్యులకు అవగాహన కలిగించారు. ఈ శిక్షణ లో నిర్వహణ కమిటి ఛైర్మన్ డాక్టర్ ఎమ్.ప్రసాద్‌రావు, కార్యదర్శి డాక్టర్ పి.వి.ఎస్.లావణ్య సభ్యులు డాక్టర్ ఉదయ్‌భాస్కర్ మరయు డాక్టర్ బి.కె.వంశీమాట్లాడుతూ ఆల్ట్రాసౌండ్ గైడెడ్ రీజినల్ అనిస్థీషియాలో సమగ్ర శిక్షణ అందించేందుకు ఈ వర్క్‌షాప్‌ను సిమ్యులేషన్ ఆధారిత అనుభవాత్మక పద్దతిలో రూపొందించామని తెలిపారు. రోబో హ్యాడ్లింగ్, సూది విజువలైజేషన్ వంటి సాంకేతిక నైపుణ్యాలతో పాటు నిర్ణయాలు తీసుకోవడం, బృందపనితనం వంటి నాన్ -టెక్నికల్ నైపుణ్యాలను కూడా మెరుగుపరచడమే ఈ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు.

# గ్రామీణ అనుసంధాన కార్యక్రమం




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు భాగంగా డాక్టర్ దుర్గాబాయి దేశముఖ్ సెంటర్ ఫర్ ఉమన్ స్టడీస్, డిపార్ట్మెంట్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్, సయుక్తంగా ఎండాడ జిల్లా పరిషత్ హై స్కూల్ ల్లో బుధవారం గ్రామీణ అనుసంధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్రీడలు ఆడడం వల్ల,ఆరోగ్యం చేకూరు తుందని ఎండాడ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఉషారాణి తెలిపారు. చదువుతోపాటు ఆటలు అవసరమని తెలిపారు. ఏ యూ డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముక్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ పల్లవి మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల వల్ల ఆరోగ్యం చేకూరుతుందని, అలాగే విద్యార్థులు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ సందరరేగా ఏ యూ క్రీడా విభాగం క్రీ డా పరికరాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో దుర్గబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ విమెన్ స్టడీస్ రీసెర్చ్ అసోసియేట్స్ డాక్టర్ రవికుమార్, ఉషారాణి స్కాలర్స్ ఉదయ్, హరి, ఏం పీ ఈ డి విద్యార్థులు పాల్గున్నారు.

# గీతం ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభకు పురస్కారం






**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ విద్యార్థులకు "టెక్నాలజి ఎక్స్‌ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ (టెప్)" కోర్సులో భాగంగా నిర్వహించిన సాంకేతిక పోటీలలో నూతన ఆవిష్కరణలతో ప్రతిభను చాటిన విద్యార్థులకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను అందజేశారు. గీతంలోని మెకానికల్, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు దాదాపు 150 మంది బ ృందాలుగా ఏర్పడి దాదాపు 32 కి పైగా సాంకేతిక ఆవిష్కరణలతో పోటీ పడ్డారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తమలోని వినూత్న ఆలోచనలను అధునాతన ఉపకరణాలతో పాటు 3డి ప్రింటింగ్, డ్రిల్లింగ్, కటింగ్, గ్రైండిరగ్, స్మార్ట వ్యవసాయ పద్ధతులు ఉపయోగించి వివిధ రంగాలలోని వారికి ఉపయోగ పడే పరికరాలు, ఇనుము, ప్లాస్టిక్‌లు మరియు చెక్కతో సాంకేతిక ఉత్పత్తులను రూపొందించి యువ ఆలోచనల సత్తా చాటిచెప్పారు. అగ్ని ప్రమాధాలలో రక్షించే రోబోట్, వర్షపునీటిని నిల్వచేసే పరిజ్ఞానం, స్మార్టక్రీడా పరికరాలు, అంధులకు మార్గం చూపించే పరికరాలు, సౌర్యశక్తితో నడిచే పరికరాలు, ఎలక్రికల్‌తో నడిచే గోకార్ట్ వాహనం, టెస్ట్‌ట్యూబ్‌లను శుభ్రంచేసే వాషింగ్ మిషన్లు, ఆకర్శణీయ వ్యవసాయ ఉపకరణాలు, పనిముట్లు, తీర ప్రాంతాల పరిశుభ్రతకు ఉపయోగించే యంత్రాలు, వరదముప్పును గుర్తించే వంతెనలు పరికరాలు, స్మార్ట్ పార్కింగ్, సౌర యంత్రాలను శుభ్రపరిచే సామగ్రి, చేతి సంజ్ఞనల ఆధారంగా పనిచేసే రోబోట్‌లు, వైద్య రంగంలో ఉపయోగపడే రోబో చేతి నమూనాలు ,యంత్రాలను ఇంజనీరింగ్ విద్యార్థులు రూపొందించారు.

**విజేతలకు పురస్కారం :** ఈ పోటీలో భాగంగా పలువురు విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంచానికే పరిమితం అయిన రోగులకు సహాయం అందించే రోబోను రూపొందించారు. రోగి చేతి సంజ్ఞలు, స్మార్ట్ ఫోన్ ఆదేశాల ద్వారా పనిచేసే రోబో సహయంతో మంచినీరు, మందులు, ఆహరం, ఇతర సేవలను పొందవచ్చు. భవిష్యత్తులో మెదడు ద్వారా ఆదేశాలను స్వీకరించి సేవలు అందించే విధంగా రోబోను మార్పుచేస్తామని విద్యార్థులు తెలిపారు. ఈ విద్యార్థి బ ృందం ప్రతిభను అభినందిస్తూ ప్రధమ బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతి అందుకున్న మరో విద్యార్థి బ ృదం స్మార్ట్ వాకర్‌ను వ ృద్ధాప్యంలో ఉన్నవారికి, కీళ్ళ శస్త్రచికిత్సలు చేయించుకున్నవారికి ఉపయోగపడే విధంగా రూపొందించింది. వాకర్ సహయం తీసుకున్న వారి ఆరోగ్య సమాచారాన్ని సహితం నమోదు చేసే విధంగా విద్యార్థులు రూపొందించారు. త ృతీయ బహుమతి అందుకున్న మరొ విద్యార్థి బ ృందం గాలిలో తేమ శాతాన్ని అదుపులో ఉంచే విధంగా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) పరిజ్ఞానం ఉపయోగించి స్మార్ట్ హ్యూమిడి ఫైయర్ ను రూపొందించారు. నివాస ప్రాంతాలతో పాటు ఆసుపత్రులు, ఇండోర్ ప్లాంట్ నర్సరీలలో ఈ పరిజ్ఞానం ఉపయోగపడుతుందని విద్యార్థులు తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, కోర్ ఇంజనీరింగ్ డైరక్టర్ ప్రొఫెసర్ భరణి చంద్రకుమార్, గీతం మెకానికల్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఆచార్య జాలాది రవి



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా కామర్స్ మేనేజ్మెంట్ విభాగపు ఆచార్యులు ఆచార్య జాలాది రవి నియమితులయ్యారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ నేడు అయన కార్యాలయంలో సంబంధిత ఉత్తర్వులను ఆచార్య జాలాది రవి కి అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ఆంధ్రా యూనివర్సిటీ ఆర్ట్స్ మరియు కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా మానేజ్మెంట్ సీనియర్ ఆచార్యులు ప్రొఫెసర్ జాలాది రవి బుధవారం నాడు పదవి భాధ్యతలు స్వీకరించారు.ఆచార్య ఏ నరసింహ రావు ఆచార్య జాలాది రవికి బాధ్యతలు అప్పుజెప్పారు.అంతకుముందు వైస్ ఛాన్సలర్ ఆచార్య జీ పీ రాజశేఖర్ ఆచార్య రవి కి ఉత్తర్వులు అందజేశారు. ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, అధికారులు ఆచార్య రవి ని అభినందించారు.

# కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా ఆచార్య వి.వల్లి కుమారి



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా ఆచార్య వి.వల్లి కుమారి నియమితులయ్యారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ నేడు అయన కార్యాలయంలో సంబంధిత ఉత్తర్వులను ఆచార్య వి. వల్లి కుమారి కి అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జాయ్ ఆఫ్ ఇంజనీరింగ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ఆనందపురం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఎస్ఆర్ఐటి) లో జే యెన్ టీ యూ, కాకినాడ ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేవీఎస్‌జీ. మురళీ కృష్ణ తో "జాయ్ ఆఫ్ ఇంజనీరింగ్" పై విద్యార్థులకు ప్రేరణాత్మక విషయాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. దీని లో భాగం గా విద్యార్థులకు తన రచనలలో వున్న వివిధ వ్యక్తిత్వ వికాస విషయాలను మరియు ఇంజనీరింగ్ ఈ విద్య యొక్క ప్రాముఖ్యత మరియు జీవితపు నైతిక విలువల ప్రాధాన్యత, క్రమశిక్షణ తదితర ముఖ్య అంశాలపై ప్రసంగించటం జరిగింది. ఈ సందరరే గా కళాశాల కార్యదర్శి డా. ఎన్. ప్రసాద రాజు , కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. శంభు ప్రసాద్ సి. ఎం ఓ డా. పి. సుబ్బరాజు, ప్రొఫెసర్ ఆర్. వేణుగోపాల్ గారు, బేసిక్ సైన్సెస్ విభాగాధిపతి డ. వి.కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఈ రకమైన విద్యా విలువలను అర్థం చేసుకోవాలని కోరారు మరియు ఈ సందరరేగా ప్రొఫెసర్ కేవీఎస్‌జీ. మురళీ క ృష గారిని సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం గా నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా ఎస్. శంభు ప్రసాద్ ఆర్. వేణుగోపాల్ బేసిక్ సైన్సెస్ విభాగాధిపతి డా.వి.కృష్ణ మేనేజ్మెంట్ చైర్మన్ శ్రీ. ఎన్. సత్యనారాయణ రాజు మరియు డా.ఎన్. ప్రసాద రాజు ప్రశంసించారు.

# విశాఖ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా ముగిసిన ఫెస్ట్



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** స్థానిక విశాఖ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన విఐఇటి–2K25 వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి. రమణ మరియు ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ శ్రీను హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా ప్రభాస్ శ్రీను మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు, జీవితంలో క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. అనంతరం డా. కె.వి. రమణ మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక విద్యపై పట్టు సాధించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. చదువులో ప్రతిభ కనబరిచిన అకడమిక్ టాపర్స్ కు మరియు వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు బి. భాస్కరరావు, పి. వెంకటేశ్వరరావు, పి. ప్రకాష్, ఏ.ఓ పి. సుబ్బరాజు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.వి. ప్రదీప్ వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి. ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు సిబ్బంది ఉల్లాసంగా పాల్గొన్నారు.

# గాడు అప్పలనాయుడు మృతి పార్టీకి తీరని లోటు

### గాడు అప్పలనాయుడు మృతికి గంటా సంతాపం

**భీమిలి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం గాడు వీధికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు (56) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన సీతమ్మధార లోని కిమ్స్ హాస్పిటల్ లో చేర్చారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మ ృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వెంటనే గాడు అప్పలనాయుడు మ ృతి చెందిన విషయం తెలుసుకున్న భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకొని హుటాహుటిన హాస్పిటల్ కి వెళ్లి, గాడు అప్పలనాయుడు మ ృతికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గంటా మాట్లాడుతూ గాడు అప్పలనాయుడు మ ృతి తనను ఎంతగానో కలిసివేసిందని, ఆయన మ ృతితో పార్టీకి తీవ్ర నష్టం కలిగిందని, పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే వారిని, ఎప్పుడూ అందరినీ చిరునవ్వుతో పలకరించే వారిని, భీమిలి మండలంలో పార్టీ బలోపేతానికి విశేష క ృషి చేశారని, ఆయన సేవలను పార్టీ ఎప్పుడూ మర్చిపోదని పేర్కొన్నారు. గాడు అప్పలనాయుడు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు గంటా తెలిపారు. భీమిలి టిడిపి సీనియర్ నాయకులు గంటా నూకరాజు మాట్లాడుతూ జిల్లాలో తెలుగుదేశం పార్టీకి కంచుకోట అయినటువంటి భీమిలి నియోజకవర్గం లో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన అతి కొద్దిమంది నాయకులలో గాడు అప్పలనాయుడు ఒకరిని, అలాంటి గొప్ప వ్యక్తి అకాల మరణం పార్టీకి, కార్యకర్తలకు తీరని లోటుని ఆయన పేర్కొన్నారు. భీమిలి ప్రాంతంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేదని, మరీ ముఖ్యంగా గౌరవప్రదమైనటువంటి ప్రస్తుత రాష్ట్ర నాగవంశం అధ్యక్షునిగా, బీసీ సెల్ జిల్లా సెక్రెటరీగా, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కమిటీ అధ్యక్షుడిగా, జానపద కళాకారుల రాష్ట్ర అధ్యక్షులుగా ఇలా ఎన్నో పదవులను పొంది యున్నారని గంటా నూకరాజు తెలిపారు. ప్రస్తుతం గాడు అప్పలనాయుడు భార్య గాడు చిన్ని కుమారి లక్ష్మి ప్రస్తుతం జీవీఎంసీ 2వ వార్డు కార్పొరేటర్ గా కూడా ఉన్నారని గంటా నూకరాజు పేర్కొన్నారు. భీమిలి గాడు వీధిలో గాడు అప్పలనాయుడు నివాసం వద్ద ఆయన పార్థివ దేహాన్ని తెలుగుదేశం యువ నాయకులు గంటా రవితేజ, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు సందర్శించి నివాళులర్పించారు.



# వినియోగదారుల హక్కులపై ప్రజలలో అవగాహన పెంచాలి

### – జాయింట్ కలెక్టరు కె.మయూర్ అశోక్

**విశాఖపట్నం, డిశంబరు 24, మేజర్‌న్యూస్:** వినియోగదారుల హక్కులపై ప్రజలలో అవగాహన పెంచాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం కార్యక్రమాన్ని బుధవారం ఉదయం జిల్లా సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ వి స క ృషా? కాలేజ్ సెమినార్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం వినియోగదారుల కమీషన్ ను జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఏర్పాటు చేసిందని తెలిపారు. తయారీ సంస్థలపై పిర్యాదులకు సంబంధిత శాఖల వివరాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విక్రయ సంస్థలు, తయారీ, సేవా సంస్థల మోసాలను కమీషన్ ద ృష్టికి తీసుకువెళ్లి న్యాయం పొందవచ్చని ఆయన సూచించారు. మోసాలకు పాల్పడే వారిపై శిక్ష ఉంటుందని, వినియోగదారులకు తగిన నష్టపరిహారం అందుతుందని ఆయన చెప్పారు. కొన్ని సందరాల్లో వినియోగదారులు మోసాలకు గురవుతుంటారని, వస్తువుల్లో నాణ్యత లోపించడం, ఒకటి ఆర్డర్ చేస్తే వేరొకటి రావడం, ఎక్స్పైరీ తేదీ పూర్తి అయిన వస్తువులు ఇవ్వడంవంటి పరిస్థితుల్లో వినియోగదారులకే అండగా ప్రభుత్వం నిలబడుతుందన్నారు. 1986లో తీసుకొచ్చిన వినియోగదారుల చట్టం ఇందుకు ఉపకరిస్తుందని, అయితే వినియోగదారుల హక్కులను రక్షించేందుకు ఎన్ని చట్టాలు వచ్చినా ప్రతికూల శక్తులూ అంతే బలపడుతూ వస్తున్నాయని చెప్పారు. దీంతో వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఆశించినంతగా జరగడం లేదని ఈ పరిణామాలే ఎప్పటికప్పుడు కొత్త నియమాలను, నిబంధనలను, పరిష్కార వేదికలను రూపొందించాల్సిన అవసరం ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు జి తనుజ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కులకు సంబంధించిన కేసులను మూడు నెలలలో వ్యవధిలో



పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కేసులు సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం కూడా ఉపయోగించుకోవచ్చుని, లేదా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకొనవచ్చునని తెలిపారు. యాభై లక్షల పరిహారం వరకు జిల్లా స్థాయిలో కేసు వేసుకొనవచ్చునని, కేసులను కోర్టు ఫీజు లేకుండా ఉచితంగా, నేరుగా కేసు ఫైల్ చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయి అధికారి భాస్కర్ రావు , తూనికలు కొలతలు శాఖ ఇన్స్పెక్టర్ ఎం దామోదర్ నాయుడు , జిల్లా పుడ్ సేఫ్టీ అధికారి చక్రవర్తి, జిల్లా డ్రగ్ కంట్రోల్ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ కుమార్ శాఖాపరంగా అందిస్తున్న సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముందుగా తూనికలు కొలతలు శాఖ, జిల్లా పుడ్ సేఫ్టీ శాఖ, , జిల్లా డ్రగ్ కంట్రోల్, బి.ఐ.ఎస్., ఐ.ఒ.సి., సివిల్ సప్లయి శాఖలు, ఏపీ ఆర్ టి సి,ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించారు. కార్యక్రమం అనంతరం వినియోగదారుల హక్కులపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి అధికారులు, గవర్నమెంట్ క ృష? కాలేజ్ ప్రిన్సిపల్ ఐ విజయ్ బాబు, రీజినల్ మేనేజర్ ఆర్టీసీ అప్పలనాయుడు, డి వి ఈ ఓ రాజశేఖర్ రెడ్డి, హెచ్పిసిఎల్ మేనేజర్ యామిని, వి శ్రీరాములు, వినియోగదారుల సంఘ ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చోడే పట్టాభిరామ్ కు అభినందనలు

### – 13వ వార్డు తెదేపా నాయకులు



**ఆరిలోవ, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ కమిటీ అధ్యక్షుడిగా నియమతులైన చోడే వెంకట పట్టాభిరామ్ ని మర్యాదపూర్వకంగా 13వ వార్డు నుంచి కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడవాక సన్యాసిరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలాస్వామి, వార్డు ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, కిల్లంపల్లి శ్రీనివాసరావు, యువత అధ్యక్షులు వడిసెల శ్రీనువాస్,సీనియర్ నాయకులు పి. ఐ.బాలరాజు, మంగరాజు గణపతి,కల్లూరి వెంకటేష్, గుంజ శ్రీనువాసు,మాసాబత్తుల శ్రీనివాసరావు, కనకల శ్రీను చింతలపూడి నాగేశ్వరరావు, దాలినాయుడు,యల్లమిల్లి రామక ృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### మహిళా ఉద్యోగుల భద్రతకు

# అత్యంత ప్రాధాన్యం

### అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీలో అవగాహన సదస్సు



**అచ్చుతాపురం, డిసెంబరు 24, మేజర్‌న్యూస్:** మహిళల భద్రత, రక్షణే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు, అచ్యుతాపురం బ్రాండ్స్ కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు భారీ అవగాహన సదస్సు నిర్వహించబడింది. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఈ శ్రీనివాసులు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ ఎస్సై పి. రాములమ్మ పాల్గొని మహిళలకు వారి హక్కులు, చట్టాలపై విస్త ృత అవగాహన కల్పించారు. ఈ సందరరేగా అధికా రులు మాట్లాడుతూ: అత్యవసర సమయాల్లో మహిళలకు రక్షణ కవచంలా పనిచేసే 'శక్తి' యాపు ప్రతి మహిళా ఉద్యోగి తమ మొబైల్లో డౌన్లోడ్ చేసుకోవాలని, దాని ద్వారా పోలీసుల సహాయం నిమిషాల్లో అందుతుందని, మీ భద్రతే మా బాధ్యతని వివరిం చారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఫోటోలు పంచుకోవద్దని సూచించారు. వేధింపులకు గురయ్యే మహిళల భద్రతకు టోల్ ఫ్రీ నెంబర్ 181వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే ఉచిత న్యాయ, వైద్య, కౌన్సెలింగ్ సేవలను ఎస్సై రాములమ్మ వివరించారు. భయం వీడి ఫిర్యాదు చేయండి: కార్యాలయంలో గానీ, బయట గానీ వేధింపులు ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతా మని హామీ ఇచ్చారు. అనంతరం కంపెనీలోని మహిళా ఉద్యోగుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ కంపెనీ ప్రతినిధులు, మరియు అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళను మోసగించిన మాయగాడు..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

● ఏటీఎం సెంటర్ లో ఆమెకు సహాయం చేసినట్లు నటిస్తూ మోసం ● ఆమె ఏటీఎం పిన్ నంబర్ తెలుసుకొని నగదు కాజేసిన నిందితుడు ● పోలీసులకు ఫిర్యాదు ● నిందితుడు అరెస్టు

ఏటీఎం సెంటర్ లో ఉన్న ఓ మహిళకు సహాయం చేస్తున్నట్లు నటించి ఆమె పిన్ నెంబర్ తెలుసుకొని ఆమెకు తెలియకుండా నగదు కాజేసిన ఓ నిందితుడిని విశాఖ పోలీసులు అరెస్టు చేశారు.సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసరావు ఈ మేరకు వివరాలు వెల్లడించారు. గాజువాకలో ఏటీఎం కార్డు మార్పిడి ద్వారా మోసం ఓ మహిళను నిందితుడు మోసం చేయడం జరిగిందని చెప్పారు. వారం లోపే ఈ కేసును చేదించడం జరిగిందని పేర్కొన్నారు. కేసు తెలంగాణ రాష్ట్రానికి చెందిన బానోతు రాజు అలియాస్ నాయక్ ను నిందితుడిగా నిర్ధారించి అతనిని అరెస్టు చేసి అతను కాజేసిన నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు.ఈనెల 19న సాయంత్రం ఏడు గంటలకు గాజువాక చిన గంట్యాడ ప్రాంతానికి చెందిన బలిరెడ్డి కుమారి, భర్త నాగేంద్రబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.గత నెల 28న ఉదయం సుమారు 10:30 గంటలకు ఆమె న్యూ గాజువాకలోని ఎస్బిఐ ఎటిఎం కు వెళ్లడం జరిగిందన్నారు.ఆమె ఏటీఎం లోపల ఉన్న సమయంలో, టోపీ ధరించిన ఒక గుర్తు తెలియని వ్యక్తి ఆమెకు సహాయం చేస్తున్నట్లు నటిస్తూ దగ్గరకు వచ్చాడని, ఆమె అతని సహాయాన్ని నిరాకరించినప్పటికీ, అతను ఆమె వెనుక నిలబడి ఆమె పిన్ నెంబర్ ఎంటర్ చేస్తున్నప్పుడు గమనించి, మోసపూరితంగా ఆమె ఏటీఎం కార్డును మార్పిడి చేశాడని అన్నారు.



అనంతరం ఆమె మొబైల్ ఫోన్‌లో వచ్చిన లావాదేవీ సందేశాలను పరిశీలించగా, పలు లావాదేవీల ద్వారా మొత్తం రూ.26,500లు ఆమె ఏటీఎం కార్డు నుండి విత్ డ్రా చేసినట్లు తెలిసింది అన్నారు. బాధితుల పై ఫిర్యాదు ఆధారంగా, గాజువాక (క్రైమ్) పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, గాజువాక క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ ఏ ఎస్ ఐ జి. శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టారన్నారు. ఇటువంటి నేరాలే విశాఖపట్నం సిటీ లో పలు చోట్ల గాజువాక, దువ్వాడ, ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా రిపోర్ట్ కావడంతో, విశాఖపట్నం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు క్రైమ్స్ డిసిపి గీత మాధురి పర్యవేక్షణలో, ఏసిపి ఏ. నరసింహ మూర్తి, సౌత్ సబ్ డివిజన్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ కే . శ్రీనివాస రావు ల ఆధ్వర్యంలో ఒక స్పెషల్ క్రైమ్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సదరు క్రైమ్ టీం, తమ దర్యాప్తులో ముద్దాయి గురించి పూర్తి సమాచారం సేకరించి, బుధవారం మధ్యాహ్నం 11.30 గంటలకు గాజువాక మోహిని థియేటర్ సమీపంలో ఉన్న ఎస్బిఐ-కోర్నర్ ఏటీఎం కేంద్రాల వద్ద నిందితుడు బానోతు రాజు అలియాస్ నాయక్ (27)ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

ఇతను తెలంగాణలోని ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు.2017 సంవత్సరంలో వరంగల్ జైలులో ఉన్న సమయంలో అర్జున్ అనే నేరస్థుడితో పరిచయం ఏర్పడి, అతని ద్వారా ఏటీఎం మోసాలకు సంబంధించిన పద్ధతులు ఏటీఎం కార్డులను సేకరించడం, అమాయకులను మోసం చేసి కార్డులను మార్పిడి చేయడం, సహాయం చేస్తున్నట్లు నటిస్తూ పిన్ నెంబర్లు తెలుసుకోవడం, తద్వారా ఏటీఎం నుంచి నగదు ఉపసంహరణ చేయడం నిందితుడు తెలుసుకున్నాడని పేర్కొన్నారు. తన చెడు అలవాట్లకు వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో, పై విధంగా దొంగతనాల ద్వారా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడని



చెప్పారు. 2022 నుంచి చిలకలగూడ, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఏటీఎం కార్డు మార్పిడి ద్వారా దొంగతనాలు చేసి, దొంగిలించిన ఏటీఎం కార్డులతో నగదు ఉపసంహరణ చేశాడన్నారు. సుమారు ఆరు నేరాలు చేసిన తరువాత, 2022 లో చిలకలగూడ పోలీసులచే అరెస్ట్ చేయబడి, రెండు నెలల పాటు జైలులో ఉండి, 2023 లో బెయిల్‌పై విడుదలయ్యాడన్నారు. అనంతరం, మళ్లీ ఏటీఎం దొంగతనాలు చేయాలని నిర?యించుకుని, విశాఖపట్నం లొ కేసులు లేకపోవడంతో విశాఖపట్నం ప్రాంతాన్ని ఎంచుకున్నాడని, ఈ క్రమంలో ఈ సంవత్సరం నవంబర్ చివరి వారంలో ఉదయం 10గంటల నుండి 11 గంటల మధ్యలో, గాజువాక మోహిని థియేటర్ సమీపంలోని ఎస్బిఐ ఏటీఎం వద్ద ఒక మహిళ నుండి ఏటీఎం కార్డును మార్పిడి చేసి, విడతలవారీగా మొత్తం రూ.26,500 ల నగదు విత్ డ్రా చేసాడని తెలియజేశారు. ఏటీఎం కౌంటర్లలో లావాదేవీలు నిర్వహించే సమయంలో, ప్రజలు ఎవరి సహాయం తీసుకోకూడదన్నారు. మీ పిన్ నంబర్‌ను ఎవరికీ చెప్పకూడదన్నారు. అలాగే ఎవరు చూస్తున్నప్పుడు దానిని నమోదు చేయకూడదన్నారు. మీ ఏటీఎం కార్డును ఎవరికీ ఇవ్వకూడదని, అలాగే లావాదేవీల కోసం ఇతరుల సహాయం తీసుకోకూడదని చెప్పారు. ఏటీఎం కౌంటర్‌లో మీరు ఒక్కరే ఉన్నప్పుడు మాత్రమే లావాదేవీలు నిర్వహించాలని పేర్కొన్నారు.

## సామాజిక భవనం నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన మూడవ జోన్ 18వ వార్డు పరిధిలోని ఎంవిపి కాలనీ సెక్టర్ 9 లో సుమారు 66.50 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన సామాజిక భవనం మొదట అంతస్తు నిర్మాణానికి విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీ భరత్, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, కార్పొరేటర్ గొలగాని మంగవేణి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. 18 వ వార్డు ప్రజల అవసరం మేరకు సామాజిక భవనం మొదటి అంతస్థు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసామని తెలిపారు.అనంతరం విశాఖ పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ పేద ప్రజల ఉన్నతికి నిరంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా నగరాభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో ఉన్న ప్రతి వార్డును అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన



తెలిపారు. 18 వ వార్డు ప్రజలు అవసరమయ్యే సామాజిక భవన మొదటి అంతస్థు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేశామని తెలిపారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తూర్పు నియోజకవర్గం పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 18 వ వార్డులో ప్రజలకు అవసరమయ్యే రోడ్లు,కాలువలు, వీధి దీపాలు, తాగునీరు మొదలైన మౌలిక సదుపాయాలు,అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశామని, నేడు సామాజిక భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు, సచివాలయం కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పట్టాభి రామ్. వార్డు అధ్యక్షులు గొలగాని పోలారావు, పలువురు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు వాసుపల్లి రూ.5000 విరాళం..



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గం 34వ వార్డు కొబ్బరి తోటలో జరగనున్న క్రిస్మస్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 లు విరాళం అందజేశారు. క్రిస్మస్ నిర్వాహకులకు ఆసీలమెట్ట కార్యాలయంలో సొంత నిధులతో సమకూర్చిన ఐదువేల నగదును వారికి అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయత, సేవకు ఆదర్శం జీసస్ అన్నారు. క్రిస్టియన్ సోదరులతో తనది విడదీయరాని బంధమన్నారు. ఈ సందరరేగా అధినేత జగన్మోహన్ రెడ్డి తో పాటు దక్షిణ నియోజకవర్గ క్రిస్మస్ సోదరీ సోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక గుర్తింపు ఉన్న దక్షిణ నియోజకవర్గంలో అన్ని మతాల సమ్మేళనంతో కలిసి ఉందన్నారు. పురాతనమైన మూడు కొండలలో క్రిస్టియన్ హిందూ ముస్లిం దేవాలయాలు ఒకే చోట ఉన్నాయన్నారు. అటువంటి దక్షిణ నియోజకవర్గంలో క్రిస్మస్ పండుగ వేడుక ఇప్పటికే అంబరాన్నింటిందన్నారు. ఈ కార్యక్రమంలో లండా రమణ, లింగం శ్రీనివాస్, జ్యోతి, గరికిన వెంకటేష్, దూడ అప్పారావు, అంబటి అప్పలరాజు, గోవింద్ వైట్ రాజేష్, దానియమ్మ జానకమ్మ, దేవి, దాసు తేజారత్నం, కళ్యాణ్ లక్ష్మి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.